# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

25 గురువారం, ఏప్రిల్ 2024 పేజీలు: 08


## కాళీయ మర్ధన అలంకారంలో దేవదేవుడు



ఒంటిమిట్ట, మేజర్‌న్యూస్: ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం టీటీడీ అధికారులు ఆలయ అర్చక బృంద పర్యవేక్షణలో శ్రీ కోదండ రామస్వామి గ్రామోత్సవం నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు నూతన వస్త్రాలతో ఆభరణాలతో పుష్పాలతో కాళీయ మర్దన అలంకారంలో తీర్చిదిద్దారు. అనంతరం ఒంటిమిట్ట పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. కేరళ నృత్యాల, వాయిద్యాల, మేళతాళాల, కోలాటాల నడుమ గ్రామోత్సవం అంబరాన్ని అంటింది. పుర ప్రజలు గ్రామోత్సవంలో పాల్గొని యధాశక్తి టెంకాయ కర్పూరం సమర్పించి భక్తి పారవశ్యంలో పర్వశించిపోయారు .కార్యక్రమంలో ఆలయ డిప్యూటీవో నటేష్ బాబు, సూపర్నెంట్ హనుమంతయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ నవీన్, సిబ్బంది ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాజేంద్ర నాయక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల పర్వం





కూటమి బిజెపి రాజంపేట ఎం.పి. అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి



టిడిపి రాయచోటి ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



టిడిపి రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం



టిడిపి కడప ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్పగారి మాధవి రెడ్డి



కడప వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.బి. అంజాద్ భాష



కూటమి బద్వేలు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జా రోశన్న

## అట్టహాసంగా బీటెక్ రవి నామినేషన్

### జగన్మోహన్ రెడ్డి పతనానికి ఇది అంకురార్పణ - ప్రజలు సరైన గుణపాఠం నేర్పేందుకు సిద్ధంగా ఉన్నారు

పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలో పచ్చజెండాలు రెపరెపలాడాయి. తెలుగు తమ్ముళ్లు పట్టణంలో ఎటు చూసినా పసుపు మయంతో నూతన ఉత్సాహంతో కదం తొక్కారు. వందలాది వాహనాలు, వేలాదిమంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) నామినేషన్ పర్వం ఆద్యంతం జాతరను తలపించేలా జరిగింది. బుధవారం ఉదయం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి నామినేషన్ వేయడానికి బయలుదేరే ముందుగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ సర్వమత ప్రార్ధనలు ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం ఆయన తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి దారి పొడుగునా స్థానిక ప్రజల నీరాజనాలతో పార్నపల్లి రింగ్ రోడ్డు, రాఘవేంద్ర థియేటర్, పూలంగళ్ళ సర్కిల్, మెయిన్ రోడ్డులోని సెంట్రల్ బోలే వార్డు మీదుగా ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఆర్డీవో కార్యాలయానికి చేరుకున్న ఆయన ఎన్నికల రిటర్నింగ్ అధికారి బి.వెంకటేశుకు తన నామినేషన్ పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల పట్టణంలో జగన్మోహన్ రెడ్డి పతనానికి ఈరోజు ఒక అంకురార్పణ జరిగిందని అన్నారు. 1947లో భారతదేశానికి పులివెందులకు స్వతంత్రం వచ్చిందని. అటు తర్వాత 1978లో వైఎస్ కుటుంబం ఎప్పుడైతే ఎమ్మెల్యేగా గెలుపొందిందో అప్పటినుండి పులివెందుల ప్రజలు స్వతంత్రాన్ని కోల్పోయారని, అప్పటినుండి పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఏ ఒక్క ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకోలేకపోయారని తెలిపారు. ఇప్పటికి ఆ పరిస్థితి అలాగే కొనసాగుతూ వస్తోందని తెలిపారు.

4లో



టిడిపి పులివెందుల ఎమ్మెల్యే అభ్యర్థిగా మారెడ్డి రవీంద్రారెడ్డి

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ఎటువంటి సభలు, సమావేశాలు నిర్వహించవద్దని స్పష్టమైన ఆదేశాలు ఉన్నా అవేవీ తమకు పట్టవంటూ పెండ్లి మరి సచివాలయం సిబ్బంది కోడ్ ను ఉల్లంఘించారు. బుధవారం పెండ్లి మరి సచివాలయంలో పంచాయతీ కార్య దర్శి బి. సుధాకర్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ నాగ మల్లారెడ్డి, స్థానిక వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనిరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ప్రకాష్ నగర్ వివేకా నంద కాలనీలో సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్ర రెడ్డి, సినీ హబ్ రాజే శ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఎన్నికల ప్రచారం లో నియో జకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి పాల్గొని ఇక్కడ ప్రజలను ఓట్ల అభ్యర్థించారు. వివేకానంద నగర్ కాలనీలో దాదాపు 50 కుటుంబాలు వైసిపి నుండి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్నాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు వంగనూరు మురళీధర్ రెడ్డి, షేక్ మునీర్, రాజుపాలెం మాజీ జడ్పిటిసి వెల్లాల భాస్కర్, పగడాల దుస్తగిరి, నడిపి దస్తగిరి, తుపాకుల రామసుబ్బయ్య, తుపాకుల నాగరాజు, తుపాకుల మధు, అరవ శివ, బడిగింజల ఆంజనేయులు, వీర హనుమాన్, కంచి రాఘవ, నాయుడు కుమార్ స్వామి, మునగల చంద్ర, అల్లావుద్దీన్, నాయుడు మస్తాన్, ఎర్రంశెట్టి భాను, పలువురు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభని విజయవంతం చేయండి

### ఎంపీ వైయస్ అవినాష్



పులివెందుల టౌన్ మేజర్ న్యూస్:-రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నామినేషన్ చేస్తున్న సందర్భంగా బహిరంగ సభ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సభను విజయవంతం చేయాలని కడప పార్లమెంటు సభ్యుడు వైఎస్ అవినాష్ రెడ్డి కోరారు. గురువారం ఉదయం 10 గంటలకు పట్టణంలోని సీఎస్ఐ చర్చ్ గ్రౌండ్ నందు సమావేశం ఏర్పాటు వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడడం జరుగుతుందని తర్వాత పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేయడం జరుగు తుందని ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## నిరాడంబరంగా సుగవాసి నామినేషన్



రాజంపేట మేజర్ న్యూస్ : కూటమి తెలుగుదేశం పార్టీ రాజంపేట అభ్యర్థిగా సుగవాసి బాల సుబ్రహ్మణ్యం నిరాడంబరంగా నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం చంద్రారెడ్డి గార్డెన్స్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద నుండి ప్రారంభమై పట్టణంలో నిరాడంబరంగా సబ్ కలెక్టర్ కార్యాలయం చేరుకుని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేయడం జరిగింది. సతీష్ వేమన,సింగంశెట్టి రవీంద్ర, పోలి సుబ్బారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెల వాణి కూటమి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కోలాహాలంగా నిస్సార్ అహ్మద్ నామినేషన్ కార్యక్రమం

### - వేలాదిగా హాజరైన నాయకులు, కార్యకర్తలు





మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అభ్యర్థి నిస్సార్ అహ్మద్ నామినేషన్ కార్యక్రమం బుధవారం కోలాహాలంగా జరిగింది.నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుండి నాయకులు నాయ కులు, కార్యకర్తలు వేలాదిగా తరలి రావ డంతో భారీ ర్యాలీగా చిత్తూరు బస్టాండ్ కూడలికి చేరుకొన్నారు.అక్కడ నుండి ఆర్డీఓ కార్యాలయానికి చేరుకుని ఆర్.ఎంకు నామినేషన్ పత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమానికి ఇంతమంది నాయ కులు, కార్యకర్తలు,ప్రజలు తరలిరావడం శుభసూచికమన్నారు.నేడు వచ్చిన జన సంద్రాన్ని చూసి కూటమి పార్టీల నాయకులకు దిమ్మ తిరిగిందన్నారు.ఇదే స్పూర్తితో ఎన్నికలలో విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి,జడ్పిటిసి ఉదయ్ కుమార్,జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,వైస్ చైర్మన్ నూర్ అజాం,జింక వెంకటా చలపతి,కురువంక సర్పంచ్ పసుపులేటి చలపతి, రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ అలీ,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి, యువ నాయకులు శశాంక్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, చిప్పిలి మల్లికార్జున రెడ్డి, సిద్ధల వేమారెడ్డి,బండపల్లి అక్కులప్ప తదితరులు పాల్గొన్నారు.

## పులివెందులలో 12 నామినేషన్లు దాఖలు

పులివెందుల టౌన్ మేజర్ న్యూస్ సార్వత్రిక ఎన్నికల లో భాగంగా మే 13న ఆంధ్రప్రదేశ్లో లోక్ సభ శాసన సభ్యుల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో భాగంగా పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గానికి బుధవారం 12 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు. పులివెందుల అసెంబ్లీ నియోజవర్గ టిడిపి అభ్యర్థిగా మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన తనయుడు డాక్టర మా రెడ్డి రామ్ కుమార్ రెడ్డి లు తెలుగుదేశం పార్టీ తరపున నామినేషన్లు చేశారు, అలాగే స్వతంత్ర అభ్యర్థులుగా వెంకట్ లక్ష్మి రెడ్డి, రాఘవరెడ్డి లు నామినేషన్ దాఖలు చేశారు, ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ తరపున చిన్న ఎరుకల రెడ్డి, బహుజన సమాజ్ పార్టీ తరపున బెల్లం ప్రవీణ్ కుమార్ రెడ్డి, జన సహాయ శక్తి పార్టీ తరపున ఎం పుష్ప నాథరెడ్డి, రెవిల్యేషన్ పోస్టలిస్ట్ పార్టీ తరపున విజయ్ కుమార్ రెడ్డి, సూపర్ రేంజర్ పార్టీ తరపున సర్వోత్తమ రెడ్డి, రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున రవితేజ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎం ధ్రో కుమార్ రెడ్డి రాష్ట్రీయ జనతా దళ్ పార్టీ తరపున లింగాల రామలింగారెడ్డి నామినేషన్లు దాఖలు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.

## బినామీలతో ఉపాధి సమీక్షా సమావేశాలు



లక్కిరెడ్డిపల్లి,మేజర్ న్యూస్ లక్కిరెడ్డిపల్లి మండల పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో బినామీ క్షేత్ర సహాయ కులతో సమీక్షా సమావేశం బుధవారం నాడు వెలుగు సమావేశ మందిరంలో ఉపాధి హామీ సహాయక కార్యక్రమ అధికారి పెంచలయ్య మరియు సహాయక పథక సంచాలకులు రెడ్డయ్య నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యాప్తంగా క్షేత్ర సహాయకులు మరియు సాంకేతిక సహాయాలు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా రిజర్వేషన్ ప్రకారం మూడు గ్రామ పంచాయతీలకు మహిళలు క్షేత్ర సహాయకులు ప్రభుత్వం నియమించింది .అయితే సమీక్ష సమావేశాల్లో మహిళల బదులు వారి భర్తలు మరియు వారి బంధువులు పాల్గొంటున్నారు. ఈ విషయంలో ఈ విషయం లో అధికారులు సైతం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఏది ఏమైనప్పటికీ మహిళలు మహిళ సాధికారత సాధించాలని సమాజం కోరుకుంటున్నప్పటికీ మహిళలకు స్వేచ్ఛ లేదని చెప్పాలి . ఇదే విషయంపై వివరణ కోరగా సహాయ కార్యక్రమం అధికారి పెంచలయ్య మాట్లాడుతూ ఇకమీదట సమీక్ష సమావేశాలకు బినామీలను అనుమతించం అని తెలిపారు.

## మహిళలే కాంగ్రెస్ ను గెలిపిస్తారు

### డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధికా రతే కాంగ్రెస్ లక్ష్యమని, కాంగ్రెస్ ప్రకటించిన 9 గ్యారెంటిలలో మహాలక్ష్మి పథకాన్ని చేర్చడం జరిగిందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. ఈ పథకం కింద ప్రతి పేద కుటుంబంలోని ఒక మహిళ బ్యాంక్ ఖాతాల్లో నెలకు రూ. 8333 ల చొప్పున ఏడాదికి రూ. లక్ష , ఐదేళ్లకు రూ. 5 లక్షల వరకు వేయడం జరుగుతుం దన్నారు. మహిళల పాలిట వరమన్నారు. నమ్మించి మోసం చేయడం జగన్ నైజమన్నారు. కాపురాల్లో మద్యం చిచ్చుపెడుతుందని, మానవ సంబంధాలు దెబ్బతింటున్నా యని, వైకాపా అధికారంలోకి వచ్చాక దశలవారీగా మద్యపాన నిషేధం విధిస్తామని తప్పుడు హామీ ఇచ్చారన్నారు. మద్యనిషేధం కాదు కదా నాసిరకమైన కొత్త పేర్లతో మందుబాబుల కష్టార్జితం రక్తాన్ని పీల్చుకుంటున్నా రని తులసిరెడ్డి ఆవేదన వెలిబుచ్చారు. నాసిరకం మందు వల్ల మందు బాబుల ఆరోగ్యం దెబ్బతింటున్నాయని, ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. పర్యవ సానంగా పుస్తెలు తెగుతున్నట్లు తెలిపారు. మహిళలు ఆలోచించి, మహిళ సాధికారత కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించి, జగన్ పార్టీని ఓడించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## నేడు ఆర్టీసీ బస్సులు రూట్లు మార్పు

### డి.యస్.పి వినోద్ కుమార్

పులివెందుల టౌన్ మేజర్ న్యూస్:- రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వస్తున్న సంధర్భముగా భద్రత దృష్టిలో వుంచుకొని, ఆర్.టి.సి బస్సుల రూటు మార్చినట్లు పులివెందుల డి.యస్.పి . వినోద్ కుమార్ తెలిపారు గురువారం ఎన్నికల నామినేషన్ వేయడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న సందర్భంగా పులివెందులటౌన్ లోకి వచ్చిపోయే ఆర్టీసీ బస్సులు ఉదయము 6.00 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు విజయ్ హెూమ్స్ రింగ్ రోడ్, కదిరి రింగ్ రోడ్, అంబకపల్లి రింగ్ రోడ్, పార్ణపల్లి రింగ్ రోడ్, ముద్దనూరు రింగ్ రోడ్ మీదుగా ఆర్.టి.సి బస్టాండ్ నకు వెల్లునని తెలిపారు. అదేవిధముగా పట్టణం లోకి వచ్చి వెల్లే ఇతర ప్రైవేటు వాహనములు కూడా రింగ్ రోడ్ల మీద వెళ్ళవలసిందిగా కోరారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

## టిడిపిని గెలిపించుకుందాం

### - రాష్ట్ర కురుబ సంఘం నాయకుల తీర్మానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : కురబలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన తెలుగుదేశం పార్టీని వచ్చే ఎన్నికల్లో గెలిపించుకుందామని,తద్వారా చంద్ర బాబు నాయుడుని ముఖ్యమంత్రి చేసుకుందామని ఆంధ్రప్రదేశ్ కురబ సంఘం నాయకులు తీర్మానించారు.మంగళవారం అనంతపురం జిల్లా పెనుగొండలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో కురబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోరంపల్లి ఆంజనేయులు,ఎలక్షన్ కమిషన్ మెంబర్ నెమలివరపు ఈశ్వరయ్య,గౌరవాధ్యక్షులు పి.నాగభూషణం,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లె రెడ్డి ప్రసాద్ (మదనపల్లె),గౌరవ సలహాదారు కప్పల శ్రీరాములు (మదనపల్లె), జాయింట్ సెక్రెటరీ సదాశివ,ఉపాధ్యక్షులు బ్యాళ్ల నాగేంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఏపీలో జరగబోవు ఎన్నికల్లో భాగంగా భవిష్యత్తులో ఒక టీటీడీ బోర్డు మెంబర్,ఒక ఎమ్మెల్సీ,ఒక కార్పొరేషన్ చైర్మన్ పదవులను కేటాయిస్తామని హామీ ఇవ్వడం కురబల పట్ల ఆయనకు ఉన్న గౌరవానికి నిదర్శనమన్నారు.వీటితోపాటు బీసీ డిక్లరేషన్ నందు కురబ జనాభా దామాషా ప్రకారం వారికి రావాల్సిన రాజకీయ వాటా మరియు కులవృత్తి అయిన గొర్రెల పెంపకానికి ప్రత్యేక షెడ్లు నిర్మించుకోవడానికి స్థలం కేటాయిస్తామని చెప్పారన్నారు.ఈ విషయాలను దృష్టిలో ఉంచుకొని కురబల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న తెలుగుదేశం పార్టీని గెలిపించుకొని,చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని రాష్ట్ర కురబ సంఘం కార్యవర్గం తీర్మానించింది.ఇందులో భాగంగా బీకే పార్థసారథి,పంచలింగాల నాగరాజు,ఎస్.సబితమ్మలను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా త్వరలో జరగబోవు ఎన్నికల్లో వీరు అఖండ మెజారిటీతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# నామినేషన్‌కు తరలివచ్చిన ప్రజలకు అభినందనలు



బద్వేలు మేజర్ న్యూస్: నామినేషన్ తరలివచ్చిన ప్రజలకు టిడిపి నాయకులకు బిజెపి జనసేన నాయకులకు యువనేత రితేష్ రెడ్డి అభినందనలు తెలిపారు మూడు పార్టీల కలయికతో బలియమైన శక్తిగా ఎదిగిన కూటమిని ఎదుర్కొనే సత్తా వైసీపీకి లేదని నామినేషన్ దశలోనే తేటతెల్ల మైందన్నారు ప్రధానంగా బిజెపి పార్టీ చేరికతో మైనార్టీ ఓట్లకు దూరమవుతా రని కొందరు చెబుతున్న ఊహాగానాలకు తెరదించుతూ పెద్ద ఎత్తున మైనార్టీ సోదరులు ర్యాలీలో పాల్గొనడం శుభ సూచకమన్నారు పరిస్థితులను విశ్లేషిస్తే రానున్న ఎన్నికల్లో బొజ్జ రోషన్న గెలుపు దాదాపు ఖాయమైనట్లేనని ఆయన పేర్కొన్నారు. దివంగత నేత మంత్రి వీరారెడ్డి ఆశీస్సులతో బద్వేల్ నియోజకవర్గం బిజెపి తెలుగుదేశం జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోషన్న నామినేషన్ కు నియోజవర్గం నలుమూలల నుంచి నామినేషన్ కార్యక్రమానికి జన సముద్రముల కదిలి వచ్చి విజయవంతం చేసిన బిజెపి తెలుగుదేశం జనసేన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు బద్వేల్ నియోజకవర్గం ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఇదే ఉత్సాహంతో ఇదే విధమైన స్పందనతో మే 13వ తారీఖున జరగబోయే శాసనసభ ఎన్నికలలో నియోజ వర్గ ప్రజలంతా మీ అమూల్యమైన ఓటును వృధా చేయకుండా కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న కమలం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజయమ్మ టిడిపి ఇంచార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి కోరారు

# పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,నిస్సార్ అహ్మద్ గెలుపు తథ్యం

**- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తట్టి శ్రీనివాసులు రెడ్డి ధీమా**



మదనపల్లె,మేజర్ న్యూస్ : త్వరలో జరగబోవు ఎన్నికల్లో రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ అఖండ మెజారిటీతో విజయం సాధిస్తారని వ్యవసాయ మార్కెట్‌యార్డ్ చైర్మన్ తట్టి శ్రీనివాసులురెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన నిస్సార్ అహ్మద్ నామినేషన్ కార్యక్రమానికి ఆయన ఆధ్వర్యంలో పెద్దఎత్తున ప్రజలతో తరలివచ్చారు.స్థానిక ఆర్టీసీ బస్టాండ్ అంబే ద్కర్ సర్కిల్ నుంచి వైఎస్ఆర్సిపి జెండాలు చేతబట్టి ప్రజలతో ప్రదర్శనగా బెంగళూరు బస్టాండుకు చేరుకున్నారు.అక్కడ నుండి చిత్తూరు బస్టాండ్ వరకు నిస్సార్ అహమ్మద్‌కు మద్దతుగా ప్రదర్శన కొనసాగించారు.ఈ సందర్భంగా తట్టి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి పార్టీకి, జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నా రనడానికి ఈ నామినేషన్ ఘట్టానికి వచ్చిన జనమే నిదర్శనమని పేర్కొన్నారు. మదనపల్లి నియోజకవర్గంలోనూ వైఎస్ఆర్సిపి పార్టీ జెండా రెపరెపలాడు తుందని ధీమా వ్యక్తం చేశారు.నిస్సార్ అహమ్మద్ ఎమ్మెల్యేగా విజయం సాధించి, వైకాపా వరుస విజయాల పరంపరను కొనసాగిస్తారన్నారు.కావున ప్రజలంతా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వేమారెడ్డి, యువ నాయకులు శశాంక్ రెడ్డి, అన్నమయ్య జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా,డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,బాల గంగాధర్ రెడ్డి, చిప్పిలి మల్లికార్జున రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

# పార్టీ వీడే ప్రసక్తే లేదు - మందా శ్రీనివాసులు

రాజంపేట, మేజర్ న్యూస్ తెలుగుదేశం పార్టీని వీడే ప్రసక్తే లేదని ఆ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు తెలియజేశారు. సుమారు 21 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ గత 2019 ఎన్నికల నుంచి బత్యాల చెంగలరాయుడుకు ప్రధాన అనుచరుడుగా మసలుతున్న మంద శ్రీనివాసులు భత్యాలకు అసెంబ్లీ టికెట్ కేటాయించకపోవడంతో పార్టీ మారుతాడన్న ఆరోపణలను ఖండిస్తూ బుధవారం న్యూ ఆంధ్ర కల్యాణ మండపంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మయ్య నుంచి మదన్మోహన్ రెడ్డి, మేడ మల్లికార్జున రెడ్డి వరకు ఎన్నికలలో వారి విజయానికి విశేష కృషి చేయడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గంలో గల సుమారు 30 వేల దళిత ఓట్లను ప్రభావితం చేయగలిగే సత్తా తనకుందని తెలిపారు. గతంలోని నాయకులు తనకు ప్రచార బాధ్యతలు అప్పగించడం వలన అత్యధిక మెజారిటీతో విజయం సాధించారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ తన శరీరంలో ఒక అంతర్భాగం అయిందని, ఏ శక్తులు తనను పార్టీ నుంచి దూరం చేయలేవని అన్నారు. కార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గొంటు సుబ్రహ్మణ్యం, పట్టణ ప్రధాన కార్యదర్శి మినుకు ఆదయ్య, తాళారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 80 కుటుంబాలు టిడిపిలో చేరిక



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాయలసీమలోని రైల్వే కోడూరు నియోజకవర్గానికి ప్రాధాన్యత ఉన్న విషయం తెలిసినదే రాయలసీమలో కేవలం రెండు నియోజకవర్గా లు జనసేనన కేటాయిస్తే అందులో రైల్వే కోడూరు కూడా ఒకటి ఎలాగైనా సరే రైల్వే కోడూరులో జనసేన అభ్యర్థులు గెలిపించాలని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రూపనంద రెడ్డి విశ్వ ప్రయత్నం చేస్తున్నాడు అందులో భాగంగానే నేడు చిట్వేలి మండలంలో తోపు వీధికి సంబంధించిన 80 కుటుంబాలు టిడిపిలో చేరడం దగ్గరుండి ముక్కా రూపానంద రెడ్డి వారికి పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది రూపానంద రెడ్డి తనయుడు ముక్కాసాయి వికాస్ రెడ్డి కార్యక్రమాన్ని అద్భుతంగా ప్రజల దగ్గరికి తీసువెళ్లడంలో సఫలీకృతులు కావడం జరిగింది తండ్రికి తగ్గ తనయుడిగా కార్యకర్తలను కలుపుతూ అంతా తనే నడుపుతూ తండ్రికి చేదోడు వదోడుగా ఉండడం ముక్కా సాయి వికాస్ రెడ్డి ప్రత్యేకత కచ్చితంగా 2024లో కోడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జనసేన బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి అయిన అరవ శ్రీధర్ గెలిపిస్తారు చీట్వేల్ మండలం, తోపులో వీధి, నుండి పోలే సుబ్రహ్మణ్యం, పోలే శంకరయ్య, ఆర్ల శివయ్య, పోలే నరసింహులు, పోలే వెంకటేశ్వర్లు నరసింహ, పోలే శ్రీను, చిన్న ఓరంపాడు నరసింహులు, ఆర్ల చిన్న, ఆర్ల పొట్టయ్య, కొలె మస్తాను, నగిర్పాడు సుబ్రయుడు టీడీపీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. కార్యక్రమంలో బత్తిన వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# తండ్రి గెలుపు కోసం తనయుడు ప్రచారం



రామసముద్రం మేజర్ న్యూస్: రామసముద్రం మండలంలో తండ్రి గెలుపు కోసం తనయుడు ప్రచారం చేశారు. మండలంలోని టిడిపి అధ్యక్షుడు విజయ్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఊలపాడు, మూగవాడి పంచాయతీల్లో టిడిపి ఉమ్మడి అభ్యర్థి షాజహాన్ బాషా కుమారుడు జునైద్,తన తండ్రి షాజహాన్ బాషా మధనపల్లె నియోజకవర్గంలో టీడీపీ ఉమ్మడి అభ్యర్థి తరపున పోటీ చేయుచున్నారని, అలాగే ఉమ్మడి ఎన్డీయే కూటమిలో భాగస్వామ్యంలో కమలం గుర్తు తో మాజీ సియం కిరణ్ కుమార్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.కనుక ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మా తండ్రి షాజహాన్ బాషా కు సైకిల్ గుర్తుకు ఓటేసి, కిరణ్ కుమార్ రెడ్డి కి ఒక ఓటు కమలం గుర్తు పై వేసి ఇద్దరిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికీ తిరిగి ఆరు గ్యారంటీ పథకాలతో వున్న కరపత్రాలు పంచుతూ,ఈ సందర్భంగా ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ , టిడిపి గెలిస్తే మధనపల్లె జిల్లా అవుతుందని, మధనపల్లె జిల్లా అయితే మనకు అందుబాటులో అన్ని పనులు తొందరగా అయిపోతాయని, అలాగే దేశంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని, కేంద్ర ప్రభుత్వం సహకారంతో మన రాష్ట్రం పూర్తిగా డెవలప్మెంట్ అవుతుందని కనుక ప్రతి ఒక్కరూ ఒక ఓటు సైకిల్ కి,ఒక ఓటు కమలం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు.ఆయనవెంట సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, కృష్ణంరాజు ,రాజేష్ స్వామి, నారి స్వామి, పవన్, శివారెడ్డి, రెడ్డెప్పరెడ్డి, రమేష్, మట్లవారిపల్లి క్రిష్ణప్ప, నారేపల్లి శ్రీనివాసులు, అరెకెల రెడ్డెప్ప, అహ్మద్ బాషా, జావీద్, ఆనంద, నరసాపురం శ్రీనివాసులు,జనసేన నాయకులు, టిడిపి ఉమ్మడి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ కుటుంబ సభ్యుల వెంటే మాదిగలు

**స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్**

తొండూరు మేజర్ న్యూస్:-అప్పుడు ఇప్పుడు ఎప్పుడు ఎల్లప్పుడూ మాదిగలు వైయస్ కుటుంబ సభ్యుల వెంటే ఉంటారని డిస్టిక్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర అధ్యక్షుడు పైడిపల్లి కిషోర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మాదిగలు వైసీపీ అభ్యర్థులకు మద్దతునిస్తున్నా రన్నారు. గతంలో అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలోనే మాదిగలకు అన్ని విధాలా న్యాయం జరిగిందన్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పర్యటనకు విచ్చేసిన ప్రధాని మోదీ ఎస్సీ వర్గీకరణ చట్ట బద్ధత కోసం కమిటీ వేస్తానని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. అయితే కమిటీ అంటే కాలయాపన అని ఆ రాష్ట్రంలో దళితులకు అర్థమయిపోయిందన్నారు. అందుకే తెలంగాణ లో బిజెపిని నమ్మకపోవడంతోనే ఆ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కానీ ముఖ్యమంత్రి జగన్ మాత్రం ఇచ్చిన మాట తప్పడనే నమ్మకం మాదిగలలో ఉందన్నారు. దశాబ్దాల చరిత్ర తిరగవేస్తే మాదిగలు ఎప్పుడూ కూడా వైయస్ కుటుంబ సభ్యుల వెంటనే ఉన్నారని స్పష్టమవుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో కూడా మాదిగలందరూ వైసిపి కి సంపూర్ణ మద్దతు ప్రకటించడం శుభ పరిణామం అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం విస్తృత ప్రచారం

**హాజరైన షేక్ రెడ్డి సాహెబ, మురళి**

మదనపల్లె,మేజర్ న్యూస్ : మదనపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డిని గెలిపించడం కోసం పట్టణంలో ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం సీనియర్ నాయకులు షేక్ రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో సీపీఐ నాయకులు మురళిలు అభ్యర్థి మల్లెల పవన్ కుమార్ రెడ్డి విజయం కోసం ప్రచారాన్ని హోరెత్తించారు.ఇంటింటికి వెళ్ళి ఓటర్లను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ సందర్భంగా షేక్ రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లి అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకోవడం అంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాష్ట్రాన్ని అప్పుల నుండి కాపాడుకుందామని పిలుపునిచ్చారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విభజన చట్టంలోని అన్ని అంశాలు పూర్తి చేస్తుందన్నారు.అన్ని వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందన్నారు.సీపీఐ మురళి మాట్లాడుతూ గతంలో అధికారంలో ఉన్న వైకాపా చేసింది ఏమి లేదన్నారు.అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియా కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ ఎస్.కె.బాషా,మహమ్మద్ రఫీ,మహమ్మద్ అలీ,మహబూబ్ పీర్,బయ్యారెడ్డి,లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ కార్యక్రమానికి భారీగా హాజరైన చేనేత కార్మికులు



మదనపల్లె,మేజర్ న్యూస్ : అన్నమయ్య జిల్లా,మదనపల్లి నియోజకవర్గం వైకాపా అభ్యర్థి నిస్సార్ అహ్మద్ నామినేషన్ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది.ఈ కార్యక్రమానికి మూడో వార్డుకు చెందిన వైకాపా చేనేత విభాగం నాయకులు పురం సహదేవ అధ్యక్షతన వందలాదిగా చేనేత కార్మికులు హాజరయ్యారు.ఇందులో భాగంగా 3వ వార్డు నుండి ర్యాలీగా చిత్తూరు బస్టాండ్ కూడలికి చేరుకున్నారు.ఈ సందర్భంగా పురం సహదేవ మాట్లాడుతూ నవరత్నాలు అనే సంక్షేమ పథకాలు అమలు చేసి నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపిన నాయకుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. చేనేత రంగానికి అధిక ప్రాధాన్యతనిచ్చి చేనేత కార్మికు లకు అండగా నిలిచారన్నారు.ముఖ్యంగా నేతన్న నేస్తం ద్వారా ఏడాదికి రూ.24 వేలు నేరుగా చేనేత కార్మికుల ఖాతాల్లో వేసి ఆదుకున్నారని కొనియాడారు. ఇంత గొప్ప పాలన అందించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ప్రజలు ఆశీర్వదించాలన్నారు.ఇకపోతే రాజంపేట పార్లమెం ట్ ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,మదనపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్ గెలుపు కోసం చేనేత కార్మికులు చిత్తశుద్ధితో పని చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు ఆదిరెడ్డి,నరసింహులు,గంగుల రెడ్డి,ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి భాస్కర్ రెడ్డి వైసిపిలో చేరిక



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక రూరల్ పరిధిలో లో ఉన్న పెద్ద శెట్టి పల్లె కు చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బండి విజయ భాస్కర్ రెడ్డి బుధవారం రాత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి ఆయనకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బండి విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత 40 సంవత్సరాల పాటు తెలుగు దేశం పార్టీలో పనిచేసిన తనకు ఎంతో మనసు క్షోభ ను అనభవించానని తెలిపారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బండి విజయ భాస్కర్ రెడ్డి మనసు తన మనసు ఒకటేనని స్పష్టం చేశారు. పెద్ద శెట్టి పల్లె చుట్టూ ఉన్న నాలుగైదు పంచాయతీలలో బండి విజయ భాస్కర్ రెడ్డి ప్రభావి తం చేయగలడని తెలిపారు. కార్యక్రమంలో పోరెడ్డి నరసింహారెడ్డి, కల్లూరు నాగేంద్ర రెడ్డి, మార్తల ఓబుల్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రసవత్తరంగా మారిన కడప రాజకీయం

## పోటాపోటీగా వైసిపి, టిడిపి అభ్యర్థుల ర్యాలీలు - పెద్ద ఎత్తున జనసమీకరణ

## నామినేషన్లు వేసిన ఎస్.బి. అంజాద్ భాషా, మాధవి రెడ్డి

కడప ఏడురోడ్లు, మేజర్‌న్యూస్: కడప రాజకీయం రసవత్తరంగా మారింది ఎన్నికలు దగ్గర పడుతుండటంతో వేసవి ఎండలతో పాటు కడప నియోజకవర్గ రాజకీయం హీటెక్కింది పోటాపోటీగా వైసిపి, టిడిపి కడప అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులు తమ నామినేషన్లు వేసేందుకు పెద్ద ఎత్తున జనసమీకరణ చేసి నగరంలో ర్యాలీలు నిర్వహించారు ఈ రెండు ర్యాలీల్లో వేలాది మంది నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. దీంతో నగరంలో కొంత ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడిందని వాహనదారులు, స్కూటరిస్టులు చెప్పుకొచ్చారు జిల్లా పోలీసు యంత్రాంగం కేంద్ర బలగాలను మోహరించారు కడప పై దృష్టి సారించి ఎలాంటి అవాంచనీయ సంఘట నలు జరగకుండా పటిష్టం బందోబస్తు ఏర్పాటు చేశారు ఇందులో భాగంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎస్ బి అంజాద్ భాషా గత 2014లో మొదటి సారి ఎమ్మెల్యేగా 47 వేల మెజారిటీతో గెలు పొందారు 2019 ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగి 52 వేల పైచిలుకు మెజారిటీతో విజయం సాధించి రాష్ట్రంలో మూడవ స్థానంలో నిలిచారు. దీంతో ఆ పార్టీ అధిష్టానం ఆశీస్సులతో అంజాద్ భాషా డిప్యూటీ సీఎంగా, మైనారిటీ శాఖ మంత్రిగా పదవిని చేపట్టారు అప్పటి నుంచి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నగర అభివృద్ధికి ఎంతో కృషి చేశారు ఎవరికి ఏ సమస్య వచ్చినా స్పందిస్తూ తన దైన శైలిలో తన కంటూ ఓ వర్గాన్ని ఏర్పరచు కొని తన ముద్ర వేసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కడపపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ మళ్లీ ఇప్పుడు 2024 లో మైనారిటీ వర్గానికి చెందిన అంజాద్ భాషాకే మూడో సారి కూడా కడప అసెంబ్లీ వైసీపీ టికెట్‌ను కేటాయించడం జరిగింది. ఎమ్మెల్యే అంజాద్ భాషాతోపాటు వైసిపి ఎం.పి అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డి కూడా బరిలో దిగారు గతంలో సీనియర్లు తలపండిన రాజకీయ నాయకులు డి.ఎల్ రవీంద్రారెడ్డి లాంటి వ్యక్తులు సైతం అవినాష్ రెడ్డి, అంజాద్ భాషా చేతుల్లో ఓడిపోయారు. ఇది ఇలా ఉంటే టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసులు రెడ్డి సతీమణి రెడ్డెప్ప గారి మాధవి రెడ్డి ఎన్నికలకు కొత్త అయినప్పటికీ మొదటి సారి పోటీ చేస్తోంది ఈ నేపథ్యంలో ఎన్నికల నోటిఫికేషన్ రాకముందు నుంచే నగరంలోని ప్రజలు, నియోజకవర్గ సమస్యలపై ఆమె పోరాటం చేస్తూ ప్రతి డివిజన్‌లో పర్యటించి తనకు మద్దతు ఇవ్వాలని, ఓటు వేయాలని అభ్యర్థించింది ఒక దశలో టిడిపి, వైసిపిల మధ్య మాటలు యుద్ధం జరిగింది విమర్శలు, ప్రతి విమర్శలు చేసుకున్నారు. అయితే ఎలాగైనా గెలవాలని టిడిపి అభ్యర్థి మాధవి రెడ్డి ఎత్తుకు పై ఎత్తు వేసుకుంటూ వ్యతిరేకంగా ఉన్న వారిని కూడ కలుపుకొని సమన్వయంతో ప్రచారంలో ముందుకు వెళుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించిన టిడిపి అభ్యర్థి మాధవి రెడ్డి తన అనుచరులు, కార్యకర్తలతో ద్వారకా నగర్ లోని తన నివాసం నుంచి బయలు దేరి కోటి రెడ్డి సర్కిల్, సాయిబాబా, ఏడు రోడ్లు మీదుగా ర్యాలీతో వచ్చి కడప ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం అంజాద్ భాషా కూడా బికేఎం వీది దగ్గర ఉన్న తన నివాసం నుంచి వేలాది మంది తన అనుచరులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి అట్టహాసంగా ఊరేగింపుగా వచ్చి కడప ఆర్డీవో కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి తన నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఇందులో ఆయన వెంట నగర మేయర్ కె సురేష్ బాబు,మాజీ మునిసిపల్ చైర్మన్ హరీంద్ర నాథ్,మాసీమబాబు ,పులి సునీల్ కుమార్ లు ఉన్నారు అయితే రసవత్తరంగా సాగిన కడప రాజకీయంలో ఓడేదెవరు, గెలిచేదెవరు వేచి చూడాలి..

# అట్టహాసంగా కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న నామినేషన్...!

### బిజెపి టిడిపి జనసేన శ్రేణుల రాకతో భారీగా సాగిన ర్యాలీ





బద్వేలు మేజర్‌న్యూస్ : పొత్తుల్లో భాగంగా బద్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం బిజెపికి కేటాయించడంతో కమలం గుర్తుపై కూటమి అభ్యర్థిగా నిలబడిన బొజ్జ రోశన్న బుధవారం అటహాసంగా నామినేషన్ వేశారు ఈ మేరకు కూటమి భాగస్వాములైన బిజెపి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరాగా తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆకుల వెంకటరమణాకు దాఖలు చేశారు సిద్ధవటం రోడ్డు లోని రామాలయం వద్ద నుంచి రామాలయంలో పూజలు నిర్వహించిన అనంతరం భారీ ర్యాలీగా ఆర్ డి ఓ ఆఫీస్ కు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నాలుగు రోడ్ల కూడలి వద్ద జరిగిన సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శశి భూషణ్ రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అప్ప ప్రజాస్వామిక విధానాలతో విసిగి పోయిన ప్రజలు పెద్ద ఎత్తున కూటమి అభ్యర్థులకు మద్దతు తెలుపుతున్నారని రానున్న ఎన్నికలలో సమిష్టి కృషితో సంచలన విజయాన్ని అందుకుంటారని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి బద్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ రితేష్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పాలన వైఫల్యాలు అడ్డు అదుపు లేకుండా సాగుతున్న భూ ఆక్రమణలను కట్టడి చేసేందుకు ప్రజలు కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న ను భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు భారీగా తరలివచ్చిన జన సమూహాన్ని చూస్తూ ఉంటే బద్వేలు ప్రజలంతా కుల మత విభేదాలకు స్వస్తిపలికి ప్రజాస్వామ్యానికి పట్టం కడుతున్నారని హర్షం వ్యక్తం చేశారు దారి పొడుగునా కూటమి నాయకులు కార్యకర్తలు తమ తమ పార్టీల నినాదాలతో పాటు భారత్ మాతాకీ జై అంటూ ముందుకు సాగడం విశేషం ప్రచార వాహనంపై కమలం గుర్తును చూపిస్తూ పలువురు మైనార్టీ నేతలు కలసి రావడం కనిపించింది మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా బీసీ, మైనార్టీల సంక్షేమం కోసం పాటుబడిన తెలుగుదేశం పార్టీ ఆయా వర్గాలలో బలమైన ఓటు బ్యాంకు ఉందని వారందరి సహకారంతో కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న ఎన్నికలలో సునాయాసంగా గెలుస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న మాట్లాడుతూ నా నామినేషన్ సందర్భంగా నియోజవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన అక్క చెల్లెమ్మలకు బిజెపి టిడిపి జనసేన నాయకులకు కార్యకర్తలకు ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

### నామినేషన్ సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్తు

కూటమి అభ్యర్థి బొజ్జ రోషన్న నామినేషన్ సందర్భంగా పెద్ద ఎత్తున తరలి వచ్చిన జనసందోహాన్ని నియంత్రించేందుకు అర్బన్ సీఐ యుగంధర్ రూరల్ సీఐ విక్రమ సింహ పోరుమామిళ్ల సిఐ చిరంజీవి ఏడు మండలాల ఎస్సైలు పోలీస్ సిబ్బంది పటిష్టమైన బంధావస్తు ఏర్పాటు చేశారు వివిధ పార్టీల నాయకులను క్షుణ్ణంగా పరిశీలించి అనుమతి పత్రాలు కలిగిన వ్యక్తులనే ప్రవేశం కల్పించారు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో సంబంధిత పార్టీల నాయకులను సమూహంగా ఉంచకుండా నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ పార్థసారథి బద్వేల్ పట్టణ టిడిపి అధ్యక్షుడు వెంగళరెడ్డి రూరల్ అధ్యక్షుడు టీవీఎస్ రవికుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రంతు బాషా, ముస్లిం మైనార్టీ మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ మహబూబ్ బాషా (బిగ్ బాస్ ) 32వ వార్డు ఇంచార్జ్ మిత్తికాయల రమణ తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు జహంగీర్ భాష బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామ సుబ్బారెడ్డి టిడిపి సీనియర్ నాయకులు నరసింహనాయుడు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ యాదవ్ బొజ్జ అరుణమ్మ బిజెపి రాష్ట్ర నాయకుడు బొమ్మన సుబ్బరాయుడు బిజెపి టిడిపి జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అట్టహాసంగా బీటెక్ రవి నామినేషన్

మొదటిపేజీ తరువాయి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బి.టెక్ రవి, కడప ఎం.పి. అభ్యర్థి చదిపిరాళ్ళ భూపేష్ రెడ్డి

తెలుగుదేశం పార్టీ అధినాయకుడు చంద్రబాబు నాయుడు కుప్పంలో ప్రజా స్వామ్యబద్ధంగా ఎటువంటి రిగ్గింగులకు పాల్పడకుండా గెలుపొందుతూ వస్తున్నారని. అదేవిధంగా పులివెందుల పట్టణంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎటువంటి రిగ్గింగులకు పాల్పడకుండా ఎన్నికలకు వెళ్లే దమ్ము ధైర్యం మీకుందా అంటూ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఆయన సవాల్ విసిరారు. మీ అహంకారానికి పులివెందుల నియోజకవర్గ ప్రజలు సరైన గుణపాఠం నేర్పేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ముఖ్యం గా పులివెందుల ప్రాంతమంతా రైతాంగం మీద ఆధారపడిందని, వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఏ రోజు కూడా ఒక ఎకరాకు అదనంగా నీరు అందించిన పాపాన పోలేదని, రైతులకు ఇన్సూరెన్స్, డ్రిప్ పరికరాలు అందించకుండా నిర్లక్ష్యం చేస్తూ వచ్చారని అన్నారు. రైతుల గురించి గొప్పలు చెప్పుకునే జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో రైతులకు అందించిన రైతు భరోసా 28000 మాత్రమే అని అన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయని అర్బన్ ఏరియాలలో కరెంటు చార్జీలు పెంచనని చెప్పిన జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికి 9 సార్లు పెంచారని ఇకపోతే ఇంటి పన్ను, చెత్త పన్ను అంటూ ప్రజల వద్ద ముక్కు పిండి వసూలు చేశారని అన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత రైతాంగమంతా బోరు వాటర్ పై ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తుందని, జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితే మోటార్లకు మీటర్ల బిగిస్తారని అదేగాని జరిగితే ఇక రైతుల మెడలకు ఉరితాళ్లే మిగులుతాయి అని అన్నారు. ఇవన్నీ ఆలోచించి ప్రజలు సరైన నిర్ణయం తీసుకుంటారని తెలుగుదేశం పార్టీని అఖండ మెజారిటీతో గెలిపిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీజేపీ అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఆదినారాయణ రెడ్డి



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు అసెంబ్లీ నియోజవర్గ అభ్యర్థిగా బీజేపీ పార్టీ తరపున ఆదినారాయణ రెడ్డి నామినేషన్ వేశారు బుధవారం నామినేషన్ వేసిన అనంతరం ఆ పత్రాలను ఎన్నికల అధికారికి అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ రేపు నెల 13వ తేదీన పోలింగ్ జరుగుతుందన్నారు. ఈ ఎన్నికలు బందిపోటు పాలన పందికొక్కుల పాలనకు పట్టం కట్టాలంటే ఆలోచించి ఓటు వేయండి అని అన్నారు నేను మూడు సార్లు ఎమ్మెల్యేగా జమ్మల నియోజకవర్గంలో ప్రజలు గెలిపించాలని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు ఈ ఐదేళ్ల పాలనలో ఇసుక దోపిడీ మైనింగ్ దోపిడీ భూకబ్జాల దోపిడీ వంటి దోపిడి పాలన కొనసాగుతుందని ఈ పాలనకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పాలన్నారు నియోజవర్గంలో ఎక్కడ చూసినా అవినీతి చేయడం తప్ప దోచుకోవడం తప్ప ఎక్కడ అభివృద్ధి అనేది లేదన్నారు రోడ్లు గాని డ్రైనేజీలు గాని సిమెంట్ రోడ్లు గాని తదితర వంటి ఏ ఒక్క కార్యక్రమం చేయలేదన్నారు ఇలాంటి వైసీపీ పాలనకు గుణపాఠం చెప్పే సమయం వచ్చిందని అన్నారు ఓకే ఇంట్లో ఎన్డీఏ కూటమి తరపున బిజెపి పార్టీ తరఫున నేను ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అలాగే కడప ఎంపీ అభ్యర్థిగా భూపేష్ రెడ్డి పోటీ చేస్తున్నామని సైకిల్ గుర్తుకు కమలం గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు కడప ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి గెలిపించుకుంటే కేంద్రంలో మన సత్తా ఏంటనేది సాధించవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి ఎమ్మెల్యే తనయుడు సుధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తంబళ్లపల్లెను మా నాయకుడికి బహుమతిగా ఇస్తా

## దాసరిపల్లి జయచంద్ర రెడ్డి



ములకలచెరువు, మేజర్ న్యూస్, ఏప్రిల్ 23:ములకల చెరువు మండలం, కదిరినాధునికోటకు చెందిన ఓ సామాన్య రైతుబిడ్డ దాసరిపల్లి జయ చంద్రారెడ్డి తంబళ్ల పల్లె టిడిపి అభ్యర్థిగా గురువారం టిడిపి అధినేత జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా బీఫామ్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు నాపై నమ్మకంతో తంబళ్లపల్లెలో ప్రశాంత వాతావరణం కోసం అందరి సహకారంతో రెండింతల మెజారిటీతో ఘన విజయం సాధించి తంబళ్లపల్లెను మీకు కానుకగా ఇస్తానని హర్షద్వారాల మధ్య ప్రకటించారు. రైతు కుటుంబంలో జన్మించిన నేను కష్టపడి చదివి విదేశాలలో చదువుతోపాటు వ్యాపార రంగంలో రాణించి ఆర్థికంగా స్థిరపడి నా తంబళ్లపల్లె జన్మభూమిలోని ప్రతి ఒక్కరూ ఆర్థిక సమానత్వం సాధించి సుఖశాంతులతో గడపాలనే బలమైన కోరికతో రాజకీయ రంగంలో వచ్చానని అన్నా రు. ప్రతిపక్షాలు లేనిపోని కుట్రలు, కుతంత్రాలు ఎన్ని చేసినా చివరకు దాసరిపల్లి జయ చంద్రారెడ్డి పై నమ్మకం తో ఆయన అభ్యర్థిత్వంపై టిడిపి అధినేత చంద్రబాబు మొగ్గు చూపి బీఫారం అందజేయడం తో వైకాపా నాయ కుల్లో ఓటమి భయంతో వణుకు మొదలైంది. చంద్రబాబు నాయుడు జయచంద్రారెడ్డికి తెలుగుదేశం పార్టీ బీఫారం అందించినట్లు సోషల్ మీడియాలో వార్త తెలియగానే నియోజకవర్గంలోని ఆరు మండలాలలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని ఎలాంటి దుష్టశక్తి ఆపలేదని దాసరిపల్లి జయచంద్ర రెడ్డి తిరుగులేని మెజారిటీతో విజయ బావుటా ఎగురవేయడం ఖాయమని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జయ చంద్రారెడ్డి పై గత కొన్నాళ్లుగా ప్రత్యర్థులు పుకార్లు, అవాకులు, చవాకులు, సోషల్ మీడియా ద్వారా చేసిన దుష్ప్రచారాలు పటాపంచలయ్యాయని బీఫారం అందడం లో కొంత ఆలస్యం కావడానికి సైతం వారు చేసిన కుట్రలు, కుతంత్రాలు పార్టీ అధినేత లెక్కలోకి తీసుకోకుం డా జయచంద్రారెడ్డికి బీఫారం అందజేసి భుజం తట్టి తంబళ్లపల్లె నుండిపెద్దిరెడ్డి కుటుంబం చేస్తున్న అరాచక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపరిచి వారిని తరిమి కొట్టాలని ప్రోత్సహించారు. జయచంద్ర రెడ్డి పార్టీ అధినేత చంద్రబాబుకు తంబళ్లపల్లెలో పెద్దిరెడ్డి కుటుంబం చేసిన అరాచకాలు, దౌర్జన్యాలు, భూ కబ్జాలు, ఇసుక, మైనింగ్ మాఫియా పై ఉక్కు పాదం మోపి వారు ఆక్రమించిన భూములను తిరిగి పేదలకు పంచి జయ చంద్రారెడ్డి ఆరు మండలాల టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్త లు, అభిమానులకు శుభవార్త అందజేసి రేపటి నుండే తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఉమ్మడి పార్టీ ల నాయకు లు, కార్యకర్తలు సైనికుడిలా పనిచేస్తానని అన్నారు.

# పేదల సంక్షేమ అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం...!

## ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధా



బద్వేలు రూరల్ మేజర్ న్యూస్:మంగళవారం బద్వేల్ మండలం కొత్తచెరువు పరిసరాల గ్రామాల లో ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మానందం పడుతున్నారన్నారు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవలు అందించే దిశగా అడుగులు వేశా రన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బద్వేల్ నియోజక వర్గం వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశా రన్నారు. ఏ రాష్ట్రంలో లేనటువంటి గ్రామ వార్డు సచివాలయాల వ్యవ స్థను గ్రామాలలోని అన్ని సమస్యలు పరిష్కారం అయ్యే టట్లు చేసిన ముఖ్య మంత్రిగా దేశ చరిత్రలో ఎవరూ లేరని ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ఏ విధంగా ప్రతి ఇంటికి పార్టీలకు కులాలకు అతీతంగా లబ్ధి చేకూరాయో లేదో చూడాలని రాష్ట్రంలో వాలంటీర్ల వ్యవస్థను తీసు కొచ్చారని రాష్ట్రంలో ఏ ఒక్క పేద విద్యార్థి చదువులకు దూరం రాకూడదనే ఉద్దేశంతో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం చదువుకోడానికి వీలుగా స్కూళ్లకు అన్ని వసతులు ఏర్పాటు చేసి చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగ నన్నకే దక్కు తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మండలా ధ్యక్షు డు వెంకటేశ్వర్ రెడ్డి బద్వేల్ వైసీపీ అధ్యక్షుడు మల్లేశ్వర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మునయ్య వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మైనార్టీలందరూ వైసీపీకి మద్దతు ఇవ్వండి : ఎమ్మెల్సీ జాకీయ ఖనాం



సుండుపల్లి మేజర్ న్యూస్ మైనార్టీ ముస్లిం సోదరులందరూ వైసీపీకి మద్దతు ఇచ్చి అఖండ మెజార్టీతో గెలిపిం చాలని ఎమ్మెల్సీ జా కి య ఖ నాం పిలుపునిచ్చారు బుధవారం సాయంత్రం మండల కేంద్రంలోని పలు మైనార్టీ కుటుంబాలను కలిసి వైసిపికి మద్దతు ఇవ్వా లని కోరారు మండల కేంద్రంలోని అతిపెద్ద కుటుంబ మైన మహల్ రహీం భాష కోఆప్షన్ సభ్యుడు కలీం వారి కుటుంబ సభ్యు లను కలిసి మద్దతు కోరారు మేకల ఖాదర భాష నివాసానికి వెళ్లి మద్దతు కోరారు అలాగే రెహమాన్ ఖాన్ వారి నివాసానికి వెళ్లి మద్దతు కోరడంతో పాటు ఎంపీటీసీ నసీమా భాను అలాగే మేకల ముజీబ్‌తో పాటు ఇటీవల రాజంపేట అసెంబ్లీకి నామినేషన్ వేసిన సల్మాన్ కుటుంబ సభ్యులతో పాటు బిగ్ మార్ట్‌ఏజాస్ నివాసాలకు వెళ్లి రాజంపేట పార్ల మెంట్ సభ్యుడు మిధున్ రెడ్డికి రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎర్రపురెడ్డి అజయ్ రెడ్డి పర్యాటక శాఖ బోర్డు డైరెక్టర్ అజంతమ్మ ఎర్రపురెడ్డి ఆరం రెడ్డి మాజీ జెడ్పిటిసి హకీం సాహెబ్ చిన్నగొల్లపల్లి సర్పంచ్ రామా జయచంద్ర రాజంపేట రాయచోటి ముస్లిం మత పెద్దలు స్థానికులు పాల్గొన్నారు

# ఎన్నికల ప్రచారంలో డి.సి.గోవిందరెడ్డి

బి.కోడూరు మేజర్ న్యూస్:ఇవాళ మన సీఎం జగనన్న ప్రతి మహిళనూ ఆర్థికంగా శక్తిమంతులుగా చేశారు, ప్రతి గ్రామము అభివృద్ధి చేశారు. స్కూల్స్, హాస్పిటల్స్, విలేజ్ సెక్రటేరియట్స్,ఆర్బీకే సెంటర్స్,వెల్నెస్ సెంటర్స్ ఇలా అన్నింటికీ శాశ్వత భవనాలు నిర్మించారు.. ఇవి అభివృద్ధి కాదా..? ధనిక,పేద అన్న తేడా లేకుండా అందరికీ ఒకే విధం అయిన విద్య అందించాలి అని ఈ ప్రభుత్వం సంకల్పించింది ఇంటింటికి వెళ్లి మే-13 వ తేదీనా జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి, జగనన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగేందుకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థురాలు సుధమ్మను ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించి ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి కార్యక్రమంలో మండల కన్వీనర్ రామకృష్ణారెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి, యోగానంద రెడ్డి, వైస్ ఎంపీపీ మాధవరెడ్డి, శేఖర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సిద్దేశ్వర రెడ్డి, పుల్లారెడ్డి, రామ్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి ,వెంకటేశ్వర రెడ్డి, వైస్ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, గిరి ప్రణీత్ రెడ్డి,మాల కొండయ్య, ఏం. సుబ్బారెడ్డి, జైపాల్, కొండా వెంకటరామిరెడ్డి,బొల్లా సుబ్బారెడ్డి, రమణారెడ్డి,శివరాం రెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# టిడిపిలోకి గారాల మడుగు ఉప సర్పంచ్



పుల్లంపేట ,మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం సీతారాజం పేట కు చెందిన గారాలమడుగు పంచాయతీకి ఉప సర్పంచ్ బర్రింకల వెంకట సుబ్బయ్య బుధవారం టిడిపి కండువా కప్పుకున్నారు. రైల్వే కోడూరు టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీ కండువా కప్పుకొని పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట సుబ్బయ్యను టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా సాయి వికాస్ మాట్లాడుతూ టిడిపి పై నమ్మకంతో పార్టీలో చేర్చిన అందరికీ మంచే జరుగుతుందని, తప్పనిసరిగా టిడిపి అధికారంలోకి వస్తుందని, కష్టపడ్డ ప్రతి నాయకునికి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని ఆయన తెలియజేశారు.

# సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం - అభివృద్ధికి బాటలు వేసుకుందాం



ఖాజీపేట మేజర్ న్యూస్: రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే కష్టమవు తుంది ఇందుకోసం ప్రజలం దరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు తెలుగు దేశం నాయకులు పిలుపు నిచ్చారు. బుధవారం మండల పరిధిలోని పత్తూరు పంచాయతీ డ్యాం ఖాన్ పల్లె గ్రామంలో తెలుగు దేశం పార్టీ నాయకులు గడ్డం గంగినాయుడు, గడ్డం జానకిరామ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వచ్చే ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటును మైదుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్, ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేయవలసిందిగా ప్రజలను అభ్యర్థించారు. అనంతరం చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహిం చారు. కార్యక్రమంలో పోట్టి రాముడు, నరసింహ, రమేష్ నాయుడు, చంద్ర య్య, నాయబ్ రసూల్, పూల సుల్తాన్, జిలాని, పిచ్చి నాయుడు, పుల్లయ్య నాయుడు, రమణ, నాగ పట్నం రామసుబ్బయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొజ్జ రోషన్నను గెలిపించండి

## ఇంటింటి ప్రచారంలో బిజేపి



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలంలోని కుంభగిరి పంచాయతీ పరిధి లోని ఎస్ వెంకటాపురం కాలనీలలో బెడుసుపల్లి, కోనపల్లె, మద్దూరు ఉప్పుటూరు, చెండువాయి ఎస్సీ కాలనీలలో బుధవారం బిజెపి ఇంటింటి ప్రచారంలో భాగంగా బద్వేల్ ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోషన్నకు మద్దతుగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంచుతూ ఇండియా నరేంద్ర మోడీ సారథ్యం లో ఏ విధంగా అభివృద్ధి చెందిందో వివరిస్తూ మోడీ తీసుకు వచ్చిన పథకాలను వివరిస్తూ రైతులకు ఇచ్చేటువంటి పీఎం కిసాన్ లాంటి పథకాలను మరెన్నో తీసుకువస్తామని త్వరలో రాష్ట్రంలో జరగనున్న ఎన్నికలలో బద్వేల్ టిడిపి బిజెపి జనసేన ఉమ్మ డి అభ్యర్థి బొజ్జ రోషన్నను అత్యధిక మెజార్టీతో బిజెపి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో కడప బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోడు మూర్తి శ్రీరాములు, అట్లూరు మండల బిజెపి అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు వేణు, బిజెపి నాయకులు తిరుపాల్, ఆంజనేయులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# తెదేపా అభ్యర్థి పుట్టాను ఆదరించండి



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ మైదుకూరు నియో జకవర్గం ఎన్‌డిఏ కూటమి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్‌ను వచ్చే ఎన్నికల్లో ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పుట్టా సుధాకర్ యాదవ్ తమ్ముడు పుట్ట ఆనంద్, టిడిపి మండల నాయకులు కోరారు. బుధవారం మండలంలో నీ పెద్దిరాజు పల్లె గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జగన్ అన్ని వర్గాల ప్రజలను నెరవేరం చేశారని వారి విమర్శించారు నవరత్నాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అనేక విధానాలుగా ప్రజల నడ్డి విరచడం జరిగిం దన్నారు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే ప్రజలు మరింత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు .కావున మే 13 నా జరిగే ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ కడప ఎంపీ అభ్యర్థి భూపేష్ రెడ్డి లకు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు ఓట్లను అభ్యర్థించారు. ఒక్కసారి పుట్ట సుధాకర్ యాదవ్‌కు అవకాశం ఇస్తే నియోజక వర్గం అభివృద్ధి ఏమిటో చేసి చూపించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. గత తెలుగు దేశ ప్రభుత్వం ఆయంలో మైకూరు నియోజవర్గం అన్ని విధా లుగా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పదంలో నడిపించడం జరిగింది అన్నారు అలాగే ఈ ఎన్నికల్లో పుట్టా సుధాకర్ యాదవ్ ని గెలిపిస్తే తిరిగి నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపించడం జరుగుతుందని వారు వివరిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి పోలిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (బంకు శీను) యలటూరు సాంబశివారెడ్డి. సారె రామా నాయుడు విజయ్ కుమార్ గౌడ్ పురుషోత్తం రెడ్డి ఉన్నారు.

# పసుపు దండు గుభాళింపు

### ఊహించని రీతిలో రాముడు నామినేషన్

### ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు... ఎన్డీఏ కుటుంబంలో హుషారు

### దేశం అభ్యర్థి రాముడు, బీజేపీ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్లు



రాయచోటి, మేజర్ న్యూస్ : రాయచోటి జనసంద్రంగా మారింది. తెలుగు దేశం పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి నామినేషన్ కార్యక్రమం జైత్రయాత్రలా కొనసాగింది. అంచనాలకు మించి తరలి వచ్చిన కూటమి అభ్యర్థులతో పట్టణం జన సంద్రాన్ని తలపించింది. పట్టణంలోని ఉమా మహేశ్వర ఆలయంలో దేశం అభ్యర్థి రాముడు ప్రత్యేక పూజలు నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మండిపల్లె భవన్ నుంచి ప్రారంభమై మదనపల్లె మార్గం మీదుగా కొత్తపేట నుంచి బస్టాండు మీదుగా బంగ్లా నుంచి మండిపల్లి భవన్ వరకు సాగింది. ఈ ర్యాలీలో రాముడుతోపాటు బిజెపి పార్లమెంటరీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ర్యాలీపై కార్యకర్తలు పూల వర్షం కురిపించడంతో రాయచోటి రోడ్లన్నీ పసుపు మయమైయ్యాయి. ర్యాలీకి భారీగా ప్రజలు తరలిరావడంతో కూటమి అభ్యర్థులందరిలో నూతనోత్సాహాన్ని నింపింది. రోడ్లన్నీ అభిమాన జన కెరటాలతో కిక్కిరిసిపోయాయి. అంచనాలకు మించి వచ్చిన జన సునామీతో ఎన్డీయే కూటమిలో హుషారు కనిపించింది. చెకోపోస్టు సమీపంలో క్రేన్‌తో ఏర్పాటు చేసిన గజమాలను రాముడికి వేసి టిడిపి నాయకులు అభినందనలు తెలియజేశారు. పట్టణ వీధుల్లో టిడిపి, జనసేన, బిజెపి జెండాలు రెపరెపలాడాయి. అనంతరం దేశం అభ్యర్థి రాముడు మీడియాతో మాట్లాడుతూ రాయచోటి చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా నామినేషన్ ర్యాలీకి రావడం చూస్తుంటే గెలుపునకు ఢోకా లేదని పిస్తుందన్నారు. ఈ సారి ఎన్నికల్లో ప్రజలు అశీర్వదిస్తే 30 వేల మెజార్టీతో గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఎండ వేడిమిని ప్రజలు, కార్యకర్తలు లెక్క చేయకుండా తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి పాదాభివందనాలు అని తెలిపారు. సైకో పాలన పోవాలి.. సైకిల్ రావాలి అని పిలుపునిచ్చారు. రాయచోటి ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఒక్క అవకాశం ఇవ్వండి రాయచోటిని అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో వెలుగులు తీసుకొని వస్తానని హామీ ఇచ్చారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే కాలంలో మైనార్టీ సోదరులకు అండగా ఉంటానని తెలిపారు. మొదటి నుంచి టిడిపి జెండా మోసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం బిజెపి పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి నాయకులు భూ కబ్జాలు, ఇసుక మాఫియా, మైనింగ్ మాఫియా ద్వారా అక్రమ సంపాధన పెంచుకున్నారని తెలిపారు. ఎన్డీయే బిజెపి నాయకత్వంలో కేంద్రంలో నరేంద్ర మోదీని, రాష్ట్రంలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ ప్రభుత్వాలను ఎన్నుకో వాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంలో నరేంద్రమోదీని, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడును గెలిపించాలన్నారు. మోదీ పది సంవత్సరాల కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. మోదీ 12 సంవత్సరాలు గుజరాత్‌ముఖ్యమంత్రిగా, 10 సంవత్సరాలు ప్రధానమంత్రిగా పనిచేసి అవినీతి, అరోపణలు లేకుండా పరిపాలన చేశారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి రాకముందు 11 అవినీతి, ఆరోపణల కేసుల్లో ఉన్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటును రాయచోటి తెలుగు దేశం పార్టీ అభ్యర్థి రాంప్రసాద్ రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా బిజెపి పార్లమెంటు అభ్యర్థి కమలం గుర్తుకు ఓట్లు వేయాలని కోరారు.

## జమ్మలమడుగులో కాంగ్రెస్ జెండా ఎగురుతుంది : తులసి రెడ్డి



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: ఈ ఎన్నికల్లో జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తుందని తులసి రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. బుధవారం జమ్మలమడుగు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థి పాముల బ్రహ్మానంద రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో తులసి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని వైకాపా ప్రభుత్వం రాహు కేతువులుగా దాపురించాయన్నారు. ప్రత్యేక హెూదా ఇవ్వకుండా రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకుండా కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయకుండా పోలవరం పూర్తి చేయకుండా రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిందన్నారు జగన్ పాలనలో రాష్ట్రం అప్పుల, అరాచక, అవినీతి, మధ్య, జూద, డ్రగ్ , గంజాయి ఆంధ్ర ప్రదేశ్ గా మారిందన్నారు. ఈ నేపథ్యంలో అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావలసిన ఆవశ్యకత ఉందని తులసి రెడ్డి అన్నారు. అందుకోసం హస్తం గుర్తు మీద ఓట్లు వేసి కడప పార్లమెంటుకు కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీమతి వైఎస్ షర్మిలారెడ్డిని, జమ్మలమడుగు అసెంబ్లీ కాంగ్రెస్ అభ్యర్థిగా పాముల బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని తులసి రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మీడియా కోఆర్డినేటర్ సుబ్బారావు జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబయ్య వెంకటస్వామి అమర్ ఉత్తన్న వేమా రాజా వేమయ్య బాలసుబ్బరాయుడు వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అధికార పార్టీని ఆశీర్వదించండి

### నామినేషన్ వేసిన మాదిగ రంగనాథ్



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : రైల్వే కోడూరు నియోజకవర్గంలో ప్రజా అధికార పార్టీ అభ్యర్థి మాదిగ రంగనాథ్ బుధవారం స్థానిక ఆరో కార్యాలయంలో ప్రజా అధికార పార్టీ తరపున నామినేషన్ వేశారు నియోజకవర్గ ఇన్చార్జ్ బాలిశెట్టి హరికృష్ణ ఆధ్వర్యంలో ఈ నామినేషన్ కార్యక్రమాన్ని వేసి నట్లు రంగనాథ్ తెలిపారు ముఖ్యంగా గత 30 సంవత్సరాలుగా గుత్తి గుంతకల్ ఏరియాలలో ఉన్న మాదిగ సామాజిక వర్గానికి చెందిన రంగనాథ్ ఎన్నో సంవత్సరాలుగా పలు పార్టీలలో పనిచేసి ఎట్టకేలకు బుధవారం ప్రజా అధికార పార్టీ తరపున నామినేషన్ వేసినట్లు బాలిశెట్టి హరి తెలిపారు అదే విధంగా మాల మాదిగ వర్గాలలో మంచిపట్టు ఉన్న రంగనాథ్ ప్రచారంలో అన్ని రకాల ఓట్లను పీల్చే పరిస్థితులు మెండుగా ఉన్నాయని బాలిశెట్టి హరి పేర్కొన్నారు ముఖ్యంగా నియోజకవర్గంలో అన్ని రకాల పార్టీలు వారితో సత్ సంబంధాలు ఉన్నాయని అన్నారు.

## నేడు పులివెందులలో నామినేషన్ వేయమన్న వైఎస్ జగన్



పులివెందుల టౌన్ మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురువారం పులివెందుల అసెంబ్లీ అభ్యర్థిగా నామినేషన్ వేయనున్నారు. గురువారం ఉదయం 7:45 నిమిషములకు సీఎం నివాసం నుంచి గన్నవరం ఎయిర్ పోర్ట్ చేరుకుని ప్రత్యేక విమానం ద్వారా 9.05 కు కడప ఎయిర్ పోర్ట్ చేరుకుంటారు. హెలికాప్టర్ ద్వారా 9:40 కి పులివెందులలోని భాకరాపురం హెలిపాడ్ కు చేరుకుంటారు. 10:00 కి రోడ్డు మార్గం ద్వారా పట్టణంలోని సీఎస్ఐ చర్చ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని 15 నిమిషాల పాటు మాట్లాడుతారు . తర్వాత రోడ్డు మార్గం ద్వారా 11:25 కి స్థానిక ఆర్డిఓ కార్యాలయానికి చేరుకొని నామినేషన్ వేస్తారు. తర్వాత 11:45కి పట్టణంలోని తన నివాసానికి చేరుకుని కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటారు. 12.25కు బాక్రాపురంలోని హెలిపాడ్ కు చేరుకొని 1:10 కి కడప ఎయిర్పోర్ట్ కు చేరుకుంటారు. అక్కడి నుండి ప్రత్యేక విమానంలో గన్నవరానికి బయలుదేరుతారు.

# యువకుని పై దాడిలో పలువురి పై కేసు నమోదు




పుల్లంపేట, మేజర్‌న్యూస్ : పుల్లంపేట మండలం హెచ్చిసి కాలనీ నందు మంగళవారం రాత్రి యువకుని పై జరిగిన దాడిలో పలువురుపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల మేరకు బోడ వాసు అనే యువకుడిని భవనాసి మల్లికార్జున, భావణాసి భరత్, నరేష్, పెంచలయ్య, రాజా, బోడా అనుష ,సుబ్బలక్షుమ్మ అనే వారు దాడి చెయ్యడం తో వాసు తలకు బలమైన గాయం కావడం జరిగిందనీ, బాధితుని ఫిర్యాదు మేరకు దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసుకుని పుల్లంపేట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గాయపడిన వాసు రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## కౌన్సిలర్ జ్ఞానప్రసూనకు నివాళులు అర్పించిన ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు



జమ్మలమడుగు మేజర్‌న్యూస్ : జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డ్ కౌన్సిలర్ వంగల జ్ఞాన ప్రసూన మరణించారు. ఈ విషయం తెలిసిన కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ లు బుధవారం ఉదయం కౌన్సిలర్ ఇంటి వద్దకు వెళ్లి ప్రగాఢ సానుభూతి తెలిపి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి సీనియర్ నాయకులు వంగల నాగేంద్ర కుమార్తె జమ్మలమడుగు 4వార్డ్ కౌన్సిలర్ రంగల జ్ఞాన ప్రసూన చిన్న వయసులోనే మరణించడం ఎంతో బాధాకరంగా ఉందన్నారు. వైయస్సార్ పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి వంగల నాగేంద్ర పార్టీకి ఎంతో సేవ చేశారని, ఎన్నికల్లో, ప్రచారంలో చురుకుగా పాల్గొని జ్ఞాన ప్రసూన కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారని, ఆమె మృతికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## చలివేంద్రం ప్రారంభించిన డి.ఎస్.పి మహబూబ్ బాషా



సుండుపల్లె, మేజర్‌న్యూస్: దాహం తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు రాయచోటి డిఎస్పీ మహబూబ్ బాషా తెలిపారు. బుధవారం సుండుపల్లె మండల కేంద్రంలో సుండుపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉన్నాయి వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను సూచించారు. ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్తలు తీసుకొని నీరు, మజ్జిగ,ఓఆర్ఎస్ వంటి పదార్థాలను తీసుకోవాలన్నారు. ఎండలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉంది మధ్యాహ్నం పూట బయటికి రాకుండా ఇండ్లకే పరిమితం కావాలని ప్రజలను కోరారు. మండల కేంద్రంలో చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో సుండుపల్లి ఎస్సై ఎస్.కె.ఎమ్ హుస్సేన్, ఫార్మసిస్ట్ శివకుమార్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సెమిస్టర్ పరీక్షా ఫలితాలు విడుదల



కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్‌ఆర్ట్స్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ సంబంధించిన మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫలితాలను విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి విడుదల చేశారు.బుధవారం విశ్వవిద్యా లయంలో పరీక్ష విభాగంతో కలిసి ఫలితాలను విడుదల చేశారు. పరీక్ష ఫలితాలను కళాశాల వెబ్ సైట్‌లో పొందుపరిచా మన్నా రు.అతి తక్కువ సమయం లోనే పరీక్ష ఫలితాలను విడుదల చేసేందుకు కృషి చేసిన పరీక్ష విభాగంను వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపరింటెండెంట్ వై.పవన్ కుమార్ రెడ్డి, అదనపు పరీక్షా నియంత్రణ అధికారి డాక్టర్ ఇ.సీ.సుప్రియ, తదితరులు పాల్గొన్నారు.

# చదువులకు పుట్టినిల్లు శ్రీ శివ పార్వతి విద్యాసంస్థ

## క్రమశిక్షణకు మరో నిదర్శనం - ఘనంగా 30 వ వార్షికోత్సవ వేడుకలు
## హాజరైన అధికారులు, తల్లిదండ్రులు - ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు







పుల్లంపేట, మేజర్‌న్యూస్: చదువులకు పుట్టిల్లుగా, క్రమశిక్షణకు మారుపేరుగా శ్రీ శివ పార్వతి విద్యాసంస్థ నిలుస్తుందని అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు. బుధవారం పుల్లంపేట మండల కేంద్రంలోని శ్రీ శివ పార్వతి విద్యాసంస్థల 30వ వార్షికోత్సవంను విద్యాసంస్థల అధినేత సోము బాలాజీ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా డాక్టర్ సాని శేఖర్, డాక్టర్ మనోజ్, ఆర్టీవో మనోజ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్ రాజు, నాగ తిరుమలరావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక విశ్రాంత ఉపాధ్యాయుడు స్థాపించిన ఈ విద్యాసంస్థ 30 సంవత్సరాలుగా అనేకమంది విద్యార్థులను ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు మొదటి అడుగుగా నిలబడిందని, నేటికీ అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యతో పాటు క్రమశిక్షణను అందిస్తున్న ఇలాంటి విద్యాసంస్థల వలన విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా ఆర్థిక భారాలు లేకుండా తమ పిల్లలను చదివించు కోగలుగుతున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో ఒక విద్యాసంస్థల నడపాలంటే అనేక సాధకబాధకలు ఉంటాయని, వాటన్నిటినీ అధిగమిస్తూ మెరుగైన విద్యను అందిస్తూ, మెరుగైన ఫలితాలు సాధిస్తున్న శివ పార్వతి విద్యాసంస్థల 30 వ వార్షికోత్సవానికి రావడం చాలా ఆనందంగా ఉందని, ఈ విద్యాసంస్థను విజయవంతంగా నడుపుతున్న సోమ బాలాజీ బాబు కుటుంబ సభ్యులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి వారు ధన్యవాదాలు తెలియజేశారు.

**తమకు నమ్మకమైన విద్యాసంస్థ శివ పార్వతి**

తమకు ఎంతో నమ్మకమైన విద్యాసంస్థగా శివపార్వతి నిలబడిందని, ఇతర పాఠశాలలతో పోల్చుకుంటే తక్కువ ఫీజులతోనే ఎక్కువ విద్యను అందిస్తున్న విద్యాసంస్థగా తమకు చాలా మేలు కలుగుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల్లో విద్యను అభ్యసించాలంటే అత్యధిక భారంగా ఉందని, అయితే శివపార్వతిలో మాత్రం తల్లిదండ్రుల బాధలు తెలుసుకుని అందుబాటులోనే నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నారని, ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి ఉన్నతికి కృషి చేస్తున్న యాజమాన్యానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**

30వ వార్షికోత్సవం సందర్భంగా శివ పార్వతి పాఠశాలలో విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందర్నీ అమితంగా ఆకట్టుకున్నాయి. భారీగా హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు, నాయకులు అధికారుల సమక్షంలో చేసిన నృత్యాలతో కార్యక్రమం మొత్తం ఆహ్లాదకరంగా మారింది. దాదాపు 17 నృత్య ప్రదర్శనలు విద్యార్థులు ఇచ్చారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఆ విధంగా ఆకట్టుకున్నాయి. అలాగే పాఠశాలల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా మెమెంటోలు అందజేశారు.

# మద్యం దుకాణాలపై నిఘా

## జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ నోడల్ అధికారి చంద్రనాయక్



రాయచోటి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ మద్యం దుకాణాలపై ప్రత్యేకంగా నిఘా ఉంచినట్లు అన్నమయ్య జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ టీం నోడల్ అధికారి చంద్ర నాయక్ పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ ఆదేశాల మేరకు బుధవారం రాయచోటి పట్టణం లోని వివిధ ప్రభుత్వ మద్యం దుకాణాలను ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సంభందిత రిజిస్టర్ల ద్వారా నిల్వ ఉన్న స్టాకును సిబ్బంది సహాయంతో నిశితంగా పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మద్యం నియంత్రణ కోసం జిల్లా లోని మద్యం డిపో తోపాటు ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆకస్మికంగా తనిఖీలు చేస్తూ ఎప్పటి కప్పుడు జిల్లా ఎన్నికల అధికారి దృష్టికి సమాచారం ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ తనిఖీలో ఆయన వెంట డిప్యూటీ తహసీల్దార్ జయసింహ, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ రామ కృష్ణ శాస్త్రి,పోలీస్ సబ్ ఇన్ స్పెక్టర్ గాయత్రీ, జి ఎస్ టి ఓ అధికారి హేమంత్ కుమార్ టీం సభ్యులు సుధాకర్,విజయ్ మరియు రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం సభను విజయవంతం చేయండి

## - నేడు సిఎం వైఎస్ జగన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు - - సిఎస్ఐ చర్చ్ మైదానంలో బహిరంగసభ
## - సిఎం, ఎంపి కి అత్యధిక మెజార్టీ వచ్చేలా కృషి చేయాలి





వేంపల్లె మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సభను కార్యకర్తలు విజయవంతం చేయాలని జడ్పీటీసీ ఎమ్. రవి కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్సీపి కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 25 తేదీ గురువారం సిఎం వైఎస్ జగన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పులివెందుల నందు నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం సిఎస్ఐ చర్చ్ మైదానంలో బహిరంగసభ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఈ బహిరంగ సభకు వేంపల్లె మండలం నుంచి పెద్దఎత్తున కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. అలాగే మే నెలలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సిఎం వైఎస్ జగన్, కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి లకు అత్యధిక మెజార్టీ వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎన్. లక్ష్మిగాయిత్రీ, వైఎస్సార్‌సీపీ యువనేత తుషార్ నాగిరెడ్డి, ఏపి సివిల్ సప్లయ్ సంస్థ డైరెక్టర్ షబ్బీర్ వలీ, యువజన విభాగం కన్వీనర్ రవిశంకర్ గౌడ్, కోఆప్షన్ అస్సానయ్య, సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం కల్పించండి

## కాంగ్రెస్ అభ్యర్థి విజయ జ్యోతి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్: పోరుమామిళ్లలోని వైశ్య బజార్, ముస్లిం కోట వీధులలో ఇంటింటికి తిరుగుతూ, ప్రజలను ఆప్యాయతతో పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని బద్వేల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే విజయ జ్యోతి అనే నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని పేర్కొన్నారు. కడప ఎంపీ స్థానానికి పోటీ చేయనున్న వైఎస్ షర్మిలారెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, మహిళలకు 8333 ప్రతినెల ఇస్తుందన్నారు. అంతేకాకుండా గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు, అవ్వ తాతల పింఛన్ 4000 రూపాయలు ,వికలాంగులకు 6000 ఇస్తుందన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు అన్వర్, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి భైరవ ప్రసాద్, సిపిఐ పార్టీ నాయకులు కేశవ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి బాలసుబ్బయ్య, చిన్న రాంరెడ్డి వెంకటరామిరెడ్డి, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఈబి స్టేషన్ ఆకస్మిక తనిఖీ



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : ములకల చెరువు ఎస్ఈబి స్టేషన్ ను బుధవారం అనంతపురం జోన్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డిప్యూటీ కమిషనర్ టి.విజయ్ శేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రాబోవు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎస్ఈబి స్టేషన్ పరిధిలో స్వాధీనం చేసుకోబడిన వాహనాలను, అక్రమ మద్యం స్టాక్‌ను పరిశీలించారు. అలాగే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలైనప్పటినుంచి ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలను పరిశీలించారు. మద్యం అక్రమ నిల్వలపై దృష్టి సారించాలని సూచించారు. ఎస్ఈబి స్టేషన్ పరిధిలోని నాటుసారా స్థావరాలు మరియు కర్ణాటక మద్యం విక్రయాలపై దాడులు ఉధృతం చేయాలని అలాగే పాత నేరస్తులందరిని బైండోవర్ చేయాలని ఎస్ఈబి స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్‌కు సూచించారు. సిబ్బంది విధుల్లో అలసత్వం వహిస్తే క్రమశి క్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

# పిడుగుపల్లెలో శ్రీరాముల వారి కళ్యాణం



కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు మండల పరిధిలోని పిడుగుపల్లెలో బుధవారం శ్రీ రాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. శ్రీరాములవారి దేవాలయాల పునరుద్ధరణ పనులు ఇటీవల గ్రామస్తులు పూర్తి చేశారు. ఈ సందర్భంగా శ్రీ రాముల వారి కళ్యాణం నిర్వహించి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు, నాయకులు పాల్గొనగా పూజారులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి వస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ వైసిపి యువ నాయకుడు ఆదిత్య రెడ్డి, అంకన్న గారి గురివి రెడ్డి మండల జెఎస్ఎస్ కన్వీనర్ చిత్త రాజశేఖర్ రెడ్డి మండల వైసీపీ అధ్యక్షులు సగిలి సుదర్శనం కలసపాడు ఉపసర్పంచ్ పులి వీరారెడ్డి భక్తులు ప్రజలు పాల్గొన్నారు..

# నేడు రైల్వే కోడూరు కు చంద్రబాబు,పవన్ కళ్యాణ్ రాక.

రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్ : వచ్చే నెల 13వ తేదీన నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా రైల్వే కోడూరుకు గురువారం సాయంత్రం ఐదు గంటలకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజాగళం సభకు హాజరవుతున్నట్లు టిడిపి ఇన్చార్జ్ ముక్కారూపానందరెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ముందుగా రాజంపేటలో నిర్వహించే సభలో పాల్గొని అనంతరం రైల్వేకోడూరు కు వస్తారన్నారు. ఇందుకోసం భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రైల్వేకోడూరు మండలం మైసూరువారిపల్లె పరిధిలో రెండు హెలిపాడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 10 15 నిమిషాలు తేడాలతో రెండు హెలికాప్టర్లు ఏర్పాటుచేసిన హెలిపాడ్ల వద్దకు చేరుకుంటాయన్నారు. హెలిపాడ్ నుంచి రోడ్డు మార్గంగా రైల్వే కోడూరు కు చేరుకుంటారన్నారు. పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాగళం సభ నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు, ఓబులవారిపల్లె, చిట్వేలి, పెనగలూరు, పుల్లంపేట మండలాలకు చెందిన పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరవుతారని తెలిపారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.

## హనుమాన్ నగర్ ప్రాంతాల ఎన్నికల ప్రచారం



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అరాచకపాలనను తరిమికొట్టి సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని అభ్యర్థించారు. స్థానిక నాయకులు చంగా సిద్దయ్య బొర్రా రామాంజనేయులు చెన్న శ్రీను చింపిరి రమణ మల్లేష్ రామసుబ్బయ్య కొండయ్య చంద్రశేఖర్ శివ లక్షుమయ్య చంద్ర చెన్నా రంగనాయకులు కుండా లక్షుమయ్య వెంకట రాముడు నాగార్జున ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి,,వియస్ ముక్తియార్, పట్టణ అధ్యక్షుడు ఇవీ సుధాకర్ రెడ్డి , పగిడాల దస్తగిరి, దేవ గుడి వేణుగోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలోకి 80 కుటుంబాలు చేరిక



రైల్వేకోడూరు మేజర్ న్యూస: వ్యూహంతో వైసీపీని తొక్కేస్తామని టిడిపి ఇన్చార్జి ముక్క రూపానంద రెడ్డి తెలిపారు. బుధవారం ముక్కా రూపానంద రెడ్డి గారి ఆధ్వర్యంలో వైసీపీ నుండి టీడీపీ పార్టీలోకి 80 కుటుంబాలు చీట్వేల్ మండలం, తోపులో వీధి, నుండి పోలే సుబ్రహ్మణ్యం, పోలే శంకరయ్య, ఆర్ల శివయ్య, పోలే నరసింహులు, పోలే వెంకటేశ్వర్లు నరసింహ, పోలే శ్రీను, చిన్న ఓరంపాడు నరసింహులు, ఆర్ల చిన్న, ఆర్ల పొట్టయ్య, కొలె మస్తాను, నగిర్పాడు సుబ్రయుడు తో పాటు 80 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సూపర్ సిక్స్ పథకాలను చూసి ఆకర్షితులైన ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు టిడిపి జనసేన పార్టీలో చేరుతున్నారని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు చేసింది ఏమీ లేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతిపక్షాలపై దాడులు, భూ కుంభకోణాలు, ప్రజా వ్యతిరేక కార్యక్రమాలు చేసిందన్నారు. రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం తధ్యమన్నారు. కూటమి ప్రచారాలతో వైసిపి ఫౌండేషన్ కదులుతోందన్నారు..

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దర్శించుకున్న సినీ హీరో సుమన్



బ్రహ్మంగారిమఠం మేజర్ న్యూస్ జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని బుధవారం ప్రముఖ సినీ హీరో సుమన్ బుధవారం దర్శించుకున్నారు వీరికి ఆలయ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ దేవస్థానం మేనేజర్ ఈశ్వర చారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం పూర్వపు మఠాధిపతి కుమారులు శ్రీ వెంకటాద్రి స్వామి శ్రీ దత్తాత్రేయ స్వామి సినీ హీరోను శాలువతో సన్మానించి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఫోటో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి కాలజ్ఞానాన్ని వివరించారు. అనంతరం అనంతరం జగన్మాత శ్రీ ఈశ్వరీ దేవి అమ్మవారిని దర్శించు కున్నారు. అలాగే శ్రీ ఈశ్వరీ దేవి మఠం మఠాధిపతి శ్రీ వీర శివకుమార స్వామిని దర్శించుకున్నారు సినీ హీరో సుమన్ శాలువాతో సన్మానించారు శ్రీ అమ్మవారి చరిత్రను తెలియజేశారు. సినీ హీరో సుమన్ రాకతో అభిమానులు ఫోటోలు దిగడానికి చాలామంది వచ్చారు. ఆయన వెంట బ్రహ్మంగారి మఠానికి చెందిన నరసింహ గౌడ్ ఉన్నారు.

## వెంకటేశ్వరపురంలో ఆరవ శ్రీధర్ విస్తృత ప్రచారం



రైల్వే కోడూరు, మేజర్‌న్యూస్: రైల్వే కోడూరు మండలంలోని వెంకటేశ్వరపురం ఎస్టీ కాలనీలో ఆరవ శ్రీధర్ మరియు టిడిపి నాయకులు హేమ రాజ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజా సంక్షేమాన్ని అభివృద్ధి చేయడంలో దిట్ట అని ప్రజలు మరోసారి ముఖ్యమంత్రిగా చూడాలని పవన్ కళ్యాణ్ నాయకత్వం బలపరచాలని ఉద్దేశంతో ప్రచారం నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హేమరాజ్, పోతురాజు నవీన్, అరవింద్, గంగులయ్య కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అట్టహాసంగా వెలుగు సంస్థ 27వ వార్షికోత్సవ వేడుకలు



మదనపల్లె, మేజర్‌న్యూస్ : మదనపల్లె మండలం,కోళ్లబైలు పంచాయతీ అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాల 27వ వార్షికోత్సవ వేడుకలు పిల్లలు,తల్లిదండ్రులు, పెద్దల సమక్షంలో అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా వెలుగు సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి,వెలుగు వృద్ధాశ్రమం సూపరింటెండెంట్ ఉదయ్ కుమార్ రెడ్డి, వెలుగు ఈ.సి మెంబెర్ సుజాత,మదనపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా, అన్నమయ్య జిల్లా మహిళా విభాగం జనరల్ సెక్రటరీ అన్నపూర్ణ,కౌన్సిలర్ ముబీనా సలీంలు విచ్చేశారు. పిల్లలు పుష్పగుచ్ఛాలతో సాదరంగా ఆహ్వానించారు.జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వెలుగు ప్రత్యేక పాఠశాల కార్యకలాపాల గురించి ప్రిన్సిపాల్ లీనా కుమారి, వృద్ధాశ్రమం గురించి సోషల్ వర్కర్ గీత,వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి పాఠశాల విద్యార్థుల సాధించిన విజయాలను ఎంతో చక్కగా వివరించారు.ముందుగా సెక్రటరీ ఉదయ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వెలుగు సంస్థ నిర్విరామంగా దివ్యాంగులకు,వృద్ధులకు అందిస్తున్న సేవలు వెనుక ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది సేవలు వెల కట్టలేమని,తాను ఎప్పటికి రుణపడి ఉంటానని,ఇప్పుడు సొసైటీలో తనకిస్తున్నటువంటి గౌరవం వెనుక ఈ సిబ్బంది ఉన్నారని తెలిపారు.తదుపరి ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులకు వృద్ధులకు అందరూ అందిస్తున్న సేవలు చిరస్మరణీయమని తెలిపారు.ఈ.సి మెంబెర్ సుజాత మాట్లాడుతూ వెలుగులో భాగస్వామ్యం అవ్వడం తన పూర్వజన్మ సుకృతమని తెలిపారు.మున్సిపల్ చైర్ పర్సన్ మనూజా మాటాడుతూ వెలుగుకు రావడం చాల సంతోషంగా ఉందన్నారు. మున్సిపాలిటీకి సంబంధించి మరికొన్ని చెత్తబుట్టలను ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైజేషన్,న్యూ ఢిల్లీ వారి ఆధ్వర్యంలో జరిగిన డాన్స్ కంపిటిషన్లో మూడవ స్థానం అందుకున్న వెలుగు చిన్నారులకు,డాన్స్ టీచర్లకు, వెలుగు సంస్థకు ట్రోఫీ మరియు సర్టిఫికెట్లను మనూజా చేతుల మీదుగా అందజేశారు.చిన్నారుల యొక్క నృత్య ప్రదర్శన మరియు నాటిక, విచ్చేసినటువంటి వీక్షకులను అలరించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు, వృద్ధులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేడే చింతల నామినేషన్

పీలేరు మేజర్ న్యూస్ : పీలేరు శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి గురువారం మధ్యాహ్నం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారికి దాఖలు చేస్తున్నారని జడ్పీ కు ఆప్షన్స్ సభ్యుడు పీలేరు సర్పంచ్ షేక్ జినత్ షఫీ గురువారం తెలిపారు. నియోజ కవర్గంలోని ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచులు వివిధ శాఖలకు సంబంధిం చిన బోర్డు డైరెక్టర్లు, కన్వీనర్లు వార్డు మెంబర్లు, కార్యకర్తలు భారీగా తరలిరా వాలని ఆయన తెలిపారు.

## నంద్యాల వరదరాజులరెడ్డి సమక్షంలో ఆటో డ్రైవర్ వర్కర్స్ యూనియన్ కార్మికులు టీడీపీలో చేరిక



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: గత 10సంవత్సరాలుగా స్థానిక వైసిపి ఎమ్మెల్యే తన ప్రచారాలకు అన్నిటికి వారిని ఉపయోగించుకున్నాడు. తప్ప వారికి ఎటువంటి సహకారం ఇవ్వలేదని వారి అభివృద్ధికి ఏనాడు తోడ్పడలేదని నిరాశ చెంది నేడు వారి సహకారాన్ని వరదరాజులరెడ్డి ఒమ్ముచేయరనే ఉద్దేశంతో వైసిపినివీడి తెలుగుదేశంపార్టీలో చేరుతున్నామని చెప్పారు. తెలుగుదేశంపార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి పార్టీలో చేరిన ఆటో యూనియన్ వారు ప్రెసిడెంట్ చెంద్రాయుడు సెక్రెటరీ గురుమూర్తి కోశాఖాధికారి జయరామిరెడ్డి వారితోపాటు 200మంది కార్మికులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, కొత్తపల్లె సర్పంచ్ శివచంద్రారెడ్డి, కౌన్సిలర్లు మురళిధర్ రెడ్డి, మునీర్, పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, చల్లా రాజగోపాల్ యాదవ్, నల్లబోతుల నాగరాజు, ఖలీల్, వెళ్లాల భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## హెలిప్యాడ్ పనులు పరిశీలించిన ఎస్పీ



రాజంపేట, మేజర్ న్యూస్ గురువారం రాజంపేటలో జరగనున్న ప్రజాగళం బహిరంగ సభకు విచ్చేయుచున్న టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌ల కోసం గాలి వారి పల్లె వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ పనులను, మైదానాన్ని జిల్లా ఎస్పీ కృష్ణారావు ఐపీఎస్ తో కలిసి బుధవారం రాజంపేట టిడిపి పార్లమెంటు అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పరిశీలించారు. అనంతరం చమర్తి పాత్రికేయులతో మాట్లా డుతూ ప్రజాదళం బహిరంగ సభకు టిడిపి బిజెపి జనసేన పార్టీల నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## తిరుమల పాదయాత్రకు తరలిన భక్తులు



రాజుపాళెం,మేజర్‌న్యూస్: ప్రతి ఏటా మండల కేంద్రమైన రాజుపాళెం గ్రామం నుంచి తిరుమలకు పాదయాత్ర వెళ్లడం ఆనవాయితీగా వస్తుంది. భక్తుల గోవింద నామస్మరణతో బుధవారం ఉదయం శ్రీ కోదండ రామాలయం నుండి పాదయాత్ర ప్రారంభమైంది. భజన సంకీర్తనలు చేస్తూ పెద్ద ఎత్తున తరలి వెళ్లారు అందులో మహిళా భక్తులు కూడా పాల్గొన్నారు.ఆరవ సంవత్సరం మరో మారు తిరుమలలో వెలిసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం పాదయాత్రగా అక్కడికి చేరుకుంటారు. కొంతమంది భక్తులు అందించిన సహాయ సహకారాలతో పాదయాత్రలో పాల్గొనే వారికోసం దారిపొడిన అల్పాహారం భోజన సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు. ఎంతో భక్తి భావంతో తిరుమలకు పాదయాత్రకు వెళ్లడం ప్రజలు ఆయురారోగ్యాలతో బాగా ఉండాలని రైతులకు సకాలంలో వర్షాలు కురిసి వ్యవసాయంలో మంచి దిగుబడులు రావాలని భక్తులు ఆకాంక్షించారు.

## విద్యార్థులను అభినందిన ప్రగతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ యాజమాన్యం




కమలాపురం, మేజర్‌న్యూస్: కమలాపురం పట్టణంలోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం సృష్టించింది. 569 మార్కులతో జి ఇంద్రసేనారెడ్డి, కే హేమంత్ రెడ్డిలు మొదటి స్థానంలో నిలిచారు. వీరితోపాటు 18 మందికి 500 పైగా మార్కులు వచ్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ ఆర్. రాఘవ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది. గ్రామీణ ప్రాంతంలో సాధారణ ఫీజులతోనే కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం తమ పాఠశాల ప్రత్యేకమని ఈ సందర్భంగా కరెస్పాండెంట్ తెలిపారు.

## ఏఎఫ్ఏయూ లో అనువర్తిత కళల వార్షిక ప్రదర్శన

కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్: నగరంలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో గురువారం అనువర్తిత కళల (అప్లైడ్ ఆర్ట్స్)వార్షిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు అప్లైడ్ ఆర్ట్స్ కోఆర్డినేటర్ శివయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ.సురేంద్రనాథ్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ అనువర్తిత కళల (అప్లైడ్ ఆర్ట్స్)వార్షిక ప్రదర్శన ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు.

## విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల పట్టణం గ్రామపంచాయతీ దగ్గర శ్రీ అభయ ఆంజనేయ స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి బుధవారం కమిటీ ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ డిసి గోవింద్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్ భాష, రాళ్లపల్లి నరసింహులు, పుల్లారెడ్డి, వార్డ్ మెంబర్ సుబ్బారావు, రామకృష్ణ ,కృష్ణమూర్తి, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## వైవీయూ డిగ్రీ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన వీసీ



కడప వైవీయు. మేజర్ న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షా కేంద్రాలను ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ , కులసచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య తనిఖీ చేశారు. వై వి యు అనుబంధ డిగ్రీ కళాశాల1, 2,4,6 సెమిస్టర్ల విద్యార్థులకు ఈనెల 20వ తేదీ నుంచి ప్రారంభమయ్యాయి. జిల్లా వ్యాప్తంగా57 కేంద్రాలలో 31,830 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. బుధవారం విసి ఆచార్యచింత సుధాకర్ రిజిస్ట్రార్ ఆచార్య వెంకటసుబ్బయ్య ఖాజీపేటలోని సాహిత్య డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు జరుగుతున్న తీరును గమనించా రు. పరీక్షల ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థుల హాల్ టికెట్లను తనిఖీ చేశారు. పరీక్షల్లో ఏనివాస్ చిన్న లోటుపాట్లు జరిగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కడపలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల శ్రీహరి డిగ్రీ కళాశాల, శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలను వైవియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్. ఈశ్వర్ రెడ్డి, హైపవర్ కమిటీ సభ్యులు ఆచార్య విజయ రాఘవ ప్రసాద్ పొద్దుటూరు, మైదుకూరులో పరీక్ష కేంద్రాలను, ఆచార్య మధుసూదన్ రెడ్డి రాయచోటి లోని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్షలు కట్టుదిట్టంగా జరుగుతున్నాయని సీఈ ఆచార్య ఈశ్వర్ రెడ్డి వెల్లడించారు.

## ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల టాపర్‌కు అభినందనలు



కలసపాడు, మేజర్‌న్యూస్ :ఇటీవల విడుదలైన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల యందు 592 మార్కులతో పాసై,మండల టాపర్ గా నిలిచిన కలసపాడు మండలం తెల్లపాడు గ్రామానికి చెందిన శిరిగిరి వెంకటసాయి ని తెల్లపాడు గ్రామ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, అభినందనలు తెలిపారు.తెల్లపాడు గ్రామంలోని శిరిగిరి వెంకటరమణ,లక్ష్మి దంపతుల కుమారుడైన వెంకట సాయి అత్యుత్తమ ప్రతిభ కనబరచి,తమ గ్రామానికి మంచిపేరు తీసుకురావడం అభినందనీయమని ఉద్యోగుల ఐక్య వేదిక ప్రతినిధులు డి.పోలిరెడ్డి,పి.రమణారెడ్డి,పి.రామక్రిష్ణారెడ్డిలు తెలిపారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ వెంకటసాయిని ఆదర్శంగా తీసుకుని గ్రామంలోని విద్యార్థులు యువత చదువులో రాణించి, ఉన్నత ఉద్యోగాలు సాధించి ఉన్నతస్థానంలో నిలిచి గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థికి కెరీర్ గైడెన్స్ అందించి బహుమతితో సత్కరించారు. ఇదేవిధంగా భవిష్యత్తులో ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గ్రామానికి సంబంధించిన ఇలాంటి పలురకాల కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు వెంకట సాయి మాట్లాడుతూ ఇంటర్‌లో బైపీసి చదివి, మెడిసిన్ సీటు సాధించి, మంచి వైద్యుడు కావాలన్నదే తన లక్ష్యమన్నారు. విద్యార్థి తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ కుమారుడు ఈ విధంగా మంచి మార్కులు పొందడం తమకు సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు డి.వీరనారాయణరెడ్డి, గ్రామపెద్దలు డి.నారాయణరెడ్డి,బి.చిన్నపుల్లారెడ్డి,కె.పుల్లయ్య,వీరయ్య తదితరులు గ్రామంలోని యువత పాల్గొని వెంకటసాయిని అభినందించారు.

## జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!

### కోడ్ అమలు నుండి ఇప్పటి వరకు... 619 ఫిర్యాదులకు 617 పరిష్కారం, రూ.3,76,96,225 ల నగదు, రూ.7,64,35,209 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్

కడప, మేజర్‌న్యూస్: జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 619 ఫిర్యాదులు అందగా.. 617 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 24-04-2024 (బుధవారం) మధ్యాహ్నం 2 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 619 ఫిర్యాదులు అందగా.. 617 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. 2 ప్రోగ్రెస్ లో ఉన్నాయి. సి.విజిల్ ద్వారా మొత్తం 379 కేసులు నమోదు కాగా అందులో 236 నిజనిర్ధారణ కాగా, 143 నిరాధారమైనవిగా గుర్తించడమైనది. ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (24-04-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.3,76,96,225 ల మేర నగదు, రూ.7,64,35,209 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 1,093 ఎఫ్.ఐ.ఆర్. కేసులు నమోదు చేయడం జరిగింది.

## ఎన్నికల నిబంధనలు ఉల్లంగించినందుకు కేసు నమోదు

ముద్దనూరు, మేజర్‌న్యూస్ :మండలంలోని బొందలకుంట గ్రామంలో ఎన్నికల ఉల్లంగించినందుకు పాటించనందుకు కేసు నమోదు చేశామని సిఐ దస్తగిరి తెలిపారు , సిఐ తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 21 వ తేదీన బీజేపీ పార్టీ లోకి పలుకుటుంబాలు చేరాయి , ఆ సమయంలో ఆదినారాణరెడ్డి అక్కడికి చేరుకోగానే ముట్టే రామచంద్రుడు, గాలం సుబ్బయ్య, చల్లా ఖాదరయ్యలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉండగా, అధికారుల ఉత్తర్వులను పాటించకుండా ఎన్నికలప్రవర్తననియమావళిని ఉల్లంగించి బాణా సంచపేల్చడంతో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ నెంబర్-3, ఇన్‌చార్జి శ్రీనివాస రెడ్డి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సిఐ దస్తగిరి తెలిపారు.

## సైకాలజీలో సుధా లావణ్యకు వైవీయూ డాక్టరేట్



కడప వైవీయు, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం మనోవిజ్ఞాన శాస్త్ర శాఖ స్కాలర్ డి. సుధా లావణ్యకు వై వి యు డాక్టరేట్ ను ప్రకటించింది. ఆ శాఖ సహ ఆచార్యులు డాక్టర్ వి లాజర్ పర్యవేక్షణలో వంధ్యత్వం ఉన్న మహిళల్లో వైవాహిక సర్దుబాటు, మానసిక ఆరోగ్యంపై ఒత్తిడి, జీవన నాణ్యత ప్రభావం"అనే అంశం పై పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంధాన్నివిశ్వవిద్యాలయ పరీక్షలు విభాగానికి సమర్పించారు. వైవియు ఉపకులపతి ఆచార్యులు చింతా సుధాకర్ మార్గదర్శకంలో నియమితులైన నిపుణుల బృందం సుధా లావణ్యరూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ కు అర్హత ఉందంటూ ధృవీకరించారు. ఈ మేరకు సుధా లావణ్య కు డాక్టర్ ప్రొసీడింగ్స్ ను వైవియూ పరీక్ష నిర్వహణ అధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి జారీ చేశారు. పరిశోధకురాలు లావణ్య రాసిన పలు పరిశోధన పత్రాలు ప్రముఖ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి.ఈ సందర్భంగా పరిశోధకురాలు ను వైవియూ వీసీ ఆచార్య చింతా సుధాకర్, కులసచివుల ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, ప్రధానాచా ర్యులు ఎస్ రఘునాథ్ రెడ్డి,ఉప ప్రధానాచార్యులు షావలిఖాన్ , సైకాలజీ శాఖ ఆచార్యులు, స్కాల ర్లు విద్యార్థులు అభినందించారు.

## పదో తరగతి ఫలితాల్లో బ్రిలియంట్ విద్యార్థుల విజయనాదం

### - కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవ రెడ్డి హర్షం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెలువరించిన పదవ తరగతి – 2024 పరీక్షల ఫలితాల్లో మదనపల్లి పట్టణం, నీరుగట్టువారి పల్లి నందు గల బ్రిలియంట్ హైస్కూల్ విద్యార్థులు విజయ భేరి మోగించారు.ఈ సందర్భంగా బుధవారం పాఠశాల కరస్పాండెంట్ మొరుంపల్లి సహదేవ రెడ్డి,ప్రధానోపాధ్యాయురాలు మొరుంపల్లి రజినిలు మాట్లాడుతూ తమ పాఠశాల నుండి 36 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 36 మంది ఉత్తీర్ణత పొంది 100 శాతం ఫలితాలు సాధించారన్నారు.ఇందులో 600 మార్కులకుగాను బి.దక్షిత 561,యు.రమ్య శ్రీ 559,కె.బిందు ప్రియ 556,ఎం.భవ్య 544 మార్కులు సాధించారని,అదేవిధంగా మొత్తం 14 మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్టను పెంచారని కొనియాడారు.తమ పాఠశాలలో మధ్యతరగతి కుటుంబాలు,చేనేత కుటుంబాలకు చెందిన పిల్లలు చదువుతున్నారన్నారు.సాధారణ విద్యార్థులచే అసాధారణ ఫలితాలు సాధించడం తమ ప్రత్యేకతన్నారు.ప్రతి ఏడాది పదవ తరగతి ఫలితాల్లో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు.ఇంతటి అద్భుత ఫలితాలు సాధించడం వెనుక విద్యార్థుల కఠోర శ్రమ,ఉపాధ్యాయ బృందం కృషి ఎంతో ఉందన్నారు.ఇక 24 సంవత్సరాలుగా తమ పాఠశాల అభివృద్ధికి సహాయ,సహకారాలు అందిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మరియు ఉపాధ్యాయ బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.భవిష్యత్తులో మరింత మెరుగైన ఫలితాలు సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని వారు స్పష్టం చేశారు.



ఒంటిమిట్ట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల భాగంగా కోలాటం చేస్తున్న మహిళా భక్తులు

## క్యాంపస్ డ్రైవ్‌లో 25 మంది ఉద్యోగాలకు ఎంపిక...




బి. కొత్తకోట, మేజర్ న్యూస్ : బి.కొత్తకోట నగర పంచాయతీ పరిధిలోని ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆల్ ట్రస్ట్ టెక్నాలజీస్ బెంగళూర్ వారి సహకారంతో బుధవారం క్యాంపస్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ కళాశాలలోని 65 మంది ఫైనల్ ఇయర్ విద్యార్థులు, అలాగే పూర్వ విద్యార్థులకు రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, హెచ్ ఆర్ తదితర రౌండ్ లు నిర్వహించగా ప్రతిభ కనబరిచిన 25 మంది ఉద్యోగాలకు ఎంపిక అయ్యారు. ఎంపికైన విద్యార్థులకు నియామక పత్రాలను అందచేశారు. రూ. రెండు, మూడు లక్షల వార్షిక వేతనం అందజేస్తారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. ప్రసాద్, కంపెనీ హెచ్ఆర్ లు అనీల్ కుమార్, ప్రియాంక, ప్లేస్మెంట్ ఆఫీసర్స్ బి. రాజేంద్ర, లోకేష్, తదితరులు అభినందించారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఉక్కపోత



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు ఐసిడిఎస్ ప్రాంతంలో ఉండే అంగన్వాడి కేంద్రాలలో చిన్నపిల్లలు మరియు పనిచేసే సిబ్బందికి కనీస వసతులు ఏర్పాటు కై తగిన చర్యలు తీసుకోవాలని సీడీపీఓకి సీఐ టీయూ పట్టణ కార్యదర్శి దాసరి విజయ్ వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భం గా సీఐటీయూ దాసరివిజయ్ మాట్లాడుతూ జమ్మలమడుగు ప్రాంతంలో ఉండే అంగన్వాడి కేంద్రాలలో కనీస వసతులు లేక అంగన్వాడి స్కూలు చిన్న పిల్లలు ,అక్కడ పనిచేసే అంగనవాడి వర్కర్స్ హెల్పర్స్ చాలా ఇబ్బందులకు గురవు తున్నారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి దీనివలన అంగన్వాడీ కేంద్రాలలోని చిన్న పిల్లలు, అక్కడ పనిచేసే వర్కర్స్ హెల్పర్స్ అధిక వేడికి గురిఅవుతున్నారు. ఇది ఇలాగే కొనసాగితే వారందరికీ వడదెబ్బ తగిలి అస్వస్థ చెందే ప్రమాదం ఉంది. కావున ఐసిడిఎస్ అధికారులు చొరవ తీసుకొని జమ్మలమడుగు ప్రాంతంలో ఉండే అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఎయిర్ కూలర్లు, సీలింగ్ ఫ్యాన్లులు ఏర్పాటు చేయవలసినదిగా ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. వేసవివాతావరణంలో అంగన్వాడీ కేంద్రాలలో చిన్నపిల్లలు పనిచేసే సిబ్బంది డీహైడ్రేషన్‌కు గురవుతున్నారు, వారికి తక్షణమే శక్తినివ్వ గలిగే డ్రింక్స్ కూడా ఏర్పాటు చేయవలసినదిగా వారు డిమాండ్ చేశారు సీడీపీఓ రాజేశ్వరి మాట్లా డుతూ ఈ విషయాలను పరిశీలన చేసి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యలు పరిష్క రిస్తాము అని వారు చెప్పారని అన్నారు. కార్యక్రమంలో నరేంద్ర. చౌడయ్య పాల్గొన్నారు

## నిర్లక్ష్యం వీడితే విజయం సొంతం

పులివెందుల టౌన్ మేజర్ న్యూస్:-పులివెందుల పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో, ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సహకారంతో పాలీసెట్, ఏపీ ఆర్ జే సి ప్రవేశ పరీక్షలకు గత నెలరోజులుగా నిర్వహిస్తున్న ఉచిత శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశం లో ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ 10వ తరగతి తరువాతనే విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకోవడంతోనే లక్ష్య సాధన మొదలవుతుంది అని, ఆ లక్ష్య సాధన మార్గంలో ఎదురయ్యే ఒడిదుడుకులను అధిగమించి, నిర్లక్ష్యాన్ని వీడినప్పుడే విజయం విద్యార్థి చెంతకు చేరుతుంది అని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని మా లాంటి పేద విద్యార్థులు,మా తల్లిదండ్రులు 10 వ తరగతి పరీక్షలు రాసిన తరువాత ఏం చేయాలో తెలియని పరిస్థితులలో ఈ ఉచిత కోచింగ్ ద్వారా మాకెంతో ప్రయోజనం చేకూరింది అని, ఈ శిక్షణ ద్వారా ఉన్నత చదువులకు వెళ్లేందుకు దిక్సూచి లాగా మేము మలచుకునే లా శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయ బృందంకి, సేవాసమితి అధ్యక్షులు రాజుకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ ప్రవేశ పరీక్షలకు తక్కువ సమయం అయినప్పటికీ విద్యార్థులకు పూర్తి స్థాయి శిక్షణ ఇచ్చి సహకరించిన ఉచిత విద్య ఉపాధ్యాయ బృందంకి,విద్యార్థులను కోచింగ్‌కి పంపిన తల్లిదండ్రులకు, వేదికను ఇచ్చిన పాఠశాల ల ప్రధానోపాధ్యాయులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

## వేసవి సెలవుల్లో పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - పోర్ట్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ



మదనపల్లె,మేజర్ న్యూస్ : వేసవి సెలవుల్లో పిల్లలను బయటికి ఒంటరి గా పంప వద్దని పోర్ట్ సంస్థ డైరెక్టర్ లలితమ్మ తెలిపారు.బుధవారం ఆమె మాట్లాడుతూ వేసవి సెలవుల్లో అకతాయిల బారి నుండి ఆడపిల్లల పట్ల తల్లి తండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలను పుస్తకాలు పురుగులుగా మార్చ వద్దని, వారికి ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని సూచించారు. పదవ తరగతిలో పిల్లలు పెయిల్ అయ్యారని,మార్కులు తక్కువ వచ్చాయని పిల్లలను నిరుత్సాహపరచకుండా వారిని వెన్నుతట్టి ముందుకెళ్లాల ధైర్యం చెప్పా లన్నారు. మారుతున్న కాలమాన పరిస్థితుల్లోపైన తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనను పర్యవేక్షిస్తూ పక్కదారి పడకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.క్రీడలు ఆటపాటల పట్ల ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు. పిల్లలు ఆలోచన విధానాలకు అనుగుణంగా వారిని తీర్చిదిద్దితే సన్మార్గంలో కొనసాగుతారని, తల్లిదండ్రుల అభిప్రాయాలను పిల్లలపై రుద్దడం సరికాదన్నారు. 2023 – 24 ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలతో అగ్రగామిగా నిలిచాయని, కార్పొరేట్ పాఠశాలలకు వెళ్లి తల్లిదం డ్రులు ఆర్థిక ఇబ్బందులు పడవద్దన్నారు.ప్రభుత్వ గుర్తింపు ఉన్న పాఠశాలలో మాత్రమే పిల్లలను చేర్పించాలని కోరారు.

## 29 నుండి గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు

### – మదనపల్లి గ్రంథాలయ శాఖ అధికారిణి వసంత కుమారి

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఈ నెల 29వ తేది నుండి స్థానిక మదనపల్లి శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ తరగతులు కొనసాగుతాయని గ్రంథాలయ అధికారిణి వసంత కుమారి తెలిపారు.బుధవారం ఆమె మాట్లాడుతూ ప్రతి ఏటా గ్రంథాలయం నందు నిర్వహించే వేసవి శిక్షణా తరగతులను ఈనెల 29 నుండి జూన్ 7వ తేది 2024 వరకు కొనసాగుతాయని, కావున ఈ అవకాశాన్ని పిల్లలు తల్లి తండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాలు మేరకు ఈ సంవత్సరం కూడా గ్రంథాలయం నందు వేసవి శిక్షణా కార్యక్రమాల్లో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్ , మానవతా విలువలు, సంగీతం, యోగ, భరతనాట్యం, వయోలిన్, మోటివేషన్ తరగతులు కథలు తదితర అంశాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ప్రతి రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు జరిగే తరగతులకు తల్లితండ్రులు తమ పిల్లలను ప్రోత్సా హించి వేసవి శిక్షణకు పంపవలసినదిగా కోరారు.ఈ శిక్షణ తరగతులకు రావడానికి ఆసక్తి గల పిల్లలు తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె సూచించారు.

## ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్ అనుమతులు రద్దు చేయాలి

### పాఠశాల ఎదుట విద్యార్థి సంఘాల నిరసన




రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట మండల విద్యాశాఖ అధికారిని సస్పెండ్ చేసి ఇన్ఫాంట్ జీసస్ హైస్కూల్ అనుమతులు రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ మరియు పి.డి.ఎస్.యు నాయకులు డిమాండ్ చేశారు. ప్రత్యేకతల పేరుతో వేసవి సెలవుల్లోనూ తరగతులు హై స్కూల్ ఎదుట విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు నేతి నాగేశ్వర, ఎస్ ఎఫ్ ఐ పట్టణ అధ్యక్షులు చెంగయ్య మాట్లాడుతూ ఈ నెల 24వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించగా రాజంపేట పట్టణంలో ఉన్న ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్ నందు విద్యార్థులకు ప్రత్యేక తరగతుల పేరిట విద్యార్థులకు పరీక్షలను నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలను, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలను తుంగలోకి తొక్కుతూ ఇన్ఫాంట్ జీసస్ పాఠశాల యాజమాన్యం తరగతులు నిర్వహించడం దారుణమని అన్నారు. ఈ విషయంపై విద్యార్థి సంఘాలు మండల విద్యాశాఖ అధికారికి తెలియజేయగా ఇన్ఫాంట్ జీసస్ హై స్కూల్ యాజమాన్యంతో విద్యార్థి సంఘాల ఎదుటే లావాదేవీలు జరుపుకున్నారని ఆరోపించారు. మండల విద్యాశాఖ అధికారులు సక్రమంగా విధులు నిర్వహించకపోవడం కారణంగానే ప్రైవేటు పాఠశాలల ఆగడాలు మితిమీరిపోతున్నాయని ఆరోపించారు. గతంలో కూడా ఇదే పాఠశాల పై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకురాగా అధికారులు చర్యలు తీసుకున్న పాపాన పోలేదని ఆవేదన చెందారు. ఇన్ఫంట్ జీసస్ హై స్కూల్ అనుమతులు రద్దు చేసి తగిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు సాయిరాం, సంతోష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో పనిచేస్తున్న పంచాయతీరాజ్ ఇంజనీర్లు




కడప కల్చరల్ మేజర్ న్యూస్: వివిధ అభివృద్ధి పనులలో పంచాయతీ రాజ్ ఇంజనీర్ల పాత్ర కీలకమని ఇంటాక్ కడప జిల్లా కన్వీనర్ లయన్ కె.చిన్నపరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఇంటాక్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీర్లు మరింత అంకితభావంతో పనిచేసి సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని ఆకాంక్షించారు. పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామచంద్రారెడ్డి, డివిజనల్ ఇంజనీర్ మురళి, అసిస్టెంట్ ఇంజనీర్ వీరాంజనేయరెడ్డిలను సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు కొండూరు జనార్దన రాజు, లయన్ వి. గౌరీశంకర్, ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి, కల్లూరు బాలఎల్లారెడ్డి, డా. వెల్లాల వెంకటేశ్వరాచారి, ముఖేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాశ్రమానికి చేయూత



కాశినాయన, మేజర్‌న్యూస్ : కాశినాయన మండలంలోని ఓబులాపురం గ్రామం సమీపంలో సగిలేరు నది ఒడ్డున వివేకానంద సేవాశ్రమాన్నికి లక్ష రూపాయలు విరాళం అందించి దాతలు దాతృత్వాన్ని చాటుకున్నారు. కడప పట్టణానికి చెందిన సాఫ్ట్ వేర్ ఉద్యోగి చల్లా వీర రాఘవ రెడ్డి తన తల్లి చల్లా పద్మావతి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఈ విరాళం అందచేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. మంచానికి పరిమితమైన వారి కోసం ప్రత్యేక గది కొరకు ఈ మొత్తాన్ని ఉపయోగించాలని రాఘవ రెడ్డి కోరారు. వివేకానంద సేవాశ్రమం అందిస్తున్న సేవలకు తనకు ఎంతో ఆనందిస్తున్నాయని, సేవాశ్రమం సభ్యుడి గా ఉంటానని తెలిపారు. దాతలకు సేవాశ్రమం వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## మండిపోతున్న ఎండలు

### వడదెబ్బతోఅల్లాడుతున్న ప్రజలులి

### వేసవిలోప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### వైద్యాధికారి సాయి తేజ



కలసపాడు, మేజర్ న్యూస్: మండలంలో ఎండలు అధికంగా ఉండడంతో ప్రజలు దిక్కుతోచని పరిస్థితిలో అల్లాడుతున్న విషయం అందరికీ తెలిసిందే. కలసపాడు మండలంలో ఉష్ణోగ్రత గత నాలుగు రోజులుగా అత్యధికంగా కనిపించడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి వడదెబ్బ పట్ల జాగ్రత్త వహించాలని ఉదయం నుండే ఎండలు మండిపోతున్న విశయం పై ప్రతి ఒక్కరికి వడదెబ్బ సోకే ప్రమాదం ఉన్నందున ప్రతి ఒక్కరూ పెరిగిన ఎండల బారి నుండి తప్పించుకొని ఆరోగ్య సంరక్షణ పట్ల దృష్టి నిలిపి వేసవి కాలం ముగిసేంత వరకు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వైద్యాధికారిని డాక్టర్ సాయి తేజ. తెలిపారు. రానున్న కాలంలో వృద్ధులు చిన్నపిల్లలు అతి జాగ్రత్తగా ఉండాలని ఎండ వేడిమి అధికంగా ఉన్నందున పనులకు వెళ్లేవారు ఉదయం పూట పనులు చేసుకొని ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చల్లని మజ్జిగ ఓఆర్ఎస్ ప్యాకెట్లను వాడుతూ ఎండల భారీ నుండి జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని వైద్య అధికారి డాక్టర్ కంభపాటి సాయి తేజ మండల ప్రజలను కోరారు